PRGI Reg No -“APTEL/26/A1193

నేటి

# శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 146, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, గురువారం - 16 - జూలై - 2026 , వెల రూ.5/-

## ఉపఎన్నిక ముందు ప్రశాంత్ కిశోర్‌కు ఎదురుదెబ్బ..

## బీజేపీలోకి నలుగురు కీలక నేతలు

బంకిపుర్ ఉపఎన్నిక వేళ ప్రశాంత్ కిశోర్‌కు ఎదురుదెబ్బ




పీకే పార్టీ జన సురాజ్‌ను వీడి బీజేపీలో చేరిన నలుగురు నేతలు

పీకే స్వయంగా బంకిపుర్ నుంచి బరిలో ఉన్న సమయంలో ఈ పరిణామం

## హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయం..

## యూఏఈ వ్యూహాత్మక అడుగు

ఢిల్లీ,: పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో, వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయ మార్గాన్ని అభివృద్ధి చేయడంపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, దుబాయ్‌కి చెందిన ప్రముఖ పోర్ట్స్ ఆపరేటర్ ‘డీపీ వరల్డ్’, దేశ తూర్పు తీరంలోని ఫుజైరాలో కొత్త మల్టీపర్పస్ పోర్టు, కంటైనర్ టెర్మినల్ నిర్మాణ పనులను వేగవంతం చేసింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే,




## స్వల్ప లాభాల్లో స్థిరపడ్డ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు




ఢిల్లీ,: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఒడుదొడుకుల మధ్య స్వల్ప లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సేవల రంగ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. మెటల్, ఐటీ, రియాల్టీ రంగాల షేర్లలో నష్టాలు కనిపించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 130.49 పాయింట్లు పెరిగి 77,185.43 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 26.45 పాయింట్లు లాభపడి 24,074.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ-50 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభాల్లో ముగిశాయి.




### పోక్సో నిందితుడికి అతడి వల్లే బెయిల్.. ఇదేనా మహిళల రక్షణ?: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మహిళల భద్రత పూర్తిగా గాలికి కొట్టుకుపోయిందని, ఆడబిడ్డలను కాపాడుకునే నాథుడే కరవయ్యాడని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రంగారెడ్డి జిల్లా షాబాద్ దారుణ ఉదంతంపై ఆయన మాట్లాడారు. ఈ కేసులో ప్రభుత్వం, పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వ్యవహరించిన తీరు సరిగా లేదని ఆరోపించారు. మే 16వ తేదీనే బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిందని...

## రేవంత్ పాలనలో హైదరాబాద్ ఐటీ రంగం దిగజారుతోంది.. కాగ్నిజెంట్ విశాఖకు వెళుతోంది

రేవంత్ ఐటీ పరిశ్రమను చంపేసే పని చేస్తున్నారన్న శ్రవణ్

7 వేల ఉద్యోగాలు తగ్గాయని భట్టి అసెంబ్లీలోనే చెప్పరని వ్యాఖ్య

ఇప్పటికే లక్షా 20 వేల ఉద్యోగాలు పోయాయన్న శ్రవణ్




హైదరాబాద్ : హైదరాబాద్ అనగానే ఒకప్పుడు చార్మినార్ గుర్తొచ్చేదని... ఇప్పుడు ఐటీ, ఫార్మా పరిశ్రమలకు హైదరాబాద్ పేరుగాంచిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, వేగంగా పురోగమిస్తున్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా ఉన్న పరిస్థితి నుంచి రేవంత్ పాలనలో దిగజారే దాకా వెళుతోందన్నారు.

# అది రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానం

- మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన
- రూ. 35 వేల కోట్ల బడ్జెట్‌తో పనులు చేపడతామని వెల్లడి
- రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం
- గత ఐదేళ్లలో ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా విఫలమైందని విమర్శలు
- కేఎల్ రావు జయంతి, పట్టిసీమ జలహారతి కార్యక్రమంలో కీలక హామీలు




అమరావతి,: ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేయడం రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి వేళ, పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ‘జలహారతి’ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగంపై నిర్లక్ష్యం చూపారంటూ గణాంకాలతో సహా ఎండగట్టారు. ఒక వ్యక్తి ప్రాధాన్యతల కోసం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, రైతాంగ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని తీవ్రంగా ఆరోపించారు.

విమర్శలనే కాదు.. వారి మోసాన్ని మ్యూజియంలో పెడతా

గత ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెట్టిన చంద్రబాబు, వారి పాలనలో జరిగిన మోసపూరిత చర్యలను తీవ్రంగా ఖండించారు. “వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే,

## అమల్లోకి భారత్-యూకే ట్రేడ్ డీల్.. ఏవి చౌకగా దొరుకుతాయి.. ఏ రంగాలకు అధిక లాభమంటే..!




ఢిల్లీ,: భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మధ్య ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ) ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఒప్పందంతో ప్రపంచంలోని అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటైన యూకేలో భారత ఎగుమతిదారులకు అపారమైన అవకాశాలు లభించనున్నాయి. అదే సమయంలో పలు ప్రీమియం బ్రిటిష్ ఉత్పత్తులు భారత కొనుగోలుదారులకు తక్కువ ధరలకే అందుబాటులోకి రానున్నాయి. ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య పెట్టుబడి సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగ కల్పనను ప్రోత్సహించి, భారత తయారీ, సేవా రంగాలకు కొత్త ఊపునిస్తుందని వాణిజ్య నిపుణులు విశ్లేషిస్తున్నారు.

భారత ఎగుమతిదారులకే అతిపెద్ద ప్రయోజనం

ఈ ఒప్పందంలో సింహభాగం ప్రయోజనం భారత ఎగుమతిదారులకే దక్కనుంది. యూకేకు భారత్ చేసే ఎగుమతుల్లో దాదాపు 99 శాతం వస్తువులపై ఇకపై సుంకాలు ఉండవు. అంటే.. ఇప్పటివరకు బ్రిటన్‌లో దిగుమతి సుంకాలతో సతమతమైన వేలాది భారత ఉత్పత్తులు ఇకపై సుంకాలు లేని ప్రవేశంతో యూరోప్, చైనా వంటి దేశాల ఉత్పత్తులకు గట్టి పోటీ ఇవ్వనున్నాయి.




### 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ - టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ




అమరావతి,: తెలంగాణ రాష్ట్రం షాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర సామూహిక హత్యల ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బుధవారం ఒక లేఖ రాశారు. పోక్సో చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, బాధితులకు పూర్తిస్థాయి భద్రత కల్పించేలా కఠిన చర్యలు చేపట్టాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. షాబాద్‌లో జరిగిన ఈ దారుణ ఉదంతాన్ని పవన్ కల్యాణ్ తన లేఖలో ప్రధానంగా ప్రస్తావించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్, 16 ఏళ్ల బాధితురాలితో పాటు ఆమె తల్లి, నానమ్మను పొట్టనబెట్టుకున్నాడు. ఆ తర్వాత తనతో గొడవపడుతుందని భార్య, ఇద్దరు పిల్లలను చంపేసి, ఆపై తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## ‘అభయ’ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనిత




- ★ మహిళల భద్రత కోసం అనకాపల్లి పోలీసులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్న అనిత
- ★ చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని సూచన
- ★ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిల్లలకు హితవు




# ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి

- ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు రేవంత్ శంకుస్థాపన
- 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం
- ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలకు ఆహ్వానం
- మెట్రో విస్తరణ, ఈవీ బస్సులు, మూసీ ప్రక్షాళనకు ప్రాధాన్యం
- భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించాలని ఆదేశం




హైదరాబాద్, : 2034 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే దిశగా తెలంగాణ ప్రయాణం ప్రారంభమైందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. ప్రపంచంలోనే ఒక అద్భుతమైన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మించాలన్న సంకల్పానికి అమెజాన్ నెలకొల్పుతున్న డేటా సెంటర్ తొలి మెట్టుగా నిలుస్తుందని అభివర్ణించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మించనున్న డేటా సెంటర్‌కు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో పాటు ఇతర ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. దేశంలోనే ఒక అభివృద్ధి చెందిన మోడల్ రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడంలో అమెజాన్ భాగస్వామిగా నిలిచి 2034 నాటికి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి గారు కోరారు. డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, “ఏ దిశగా అయితే భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలని సంకల్పించామో, అమెజాన్ నిర్మిస్తున్న దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఈ ప్రాంతంలో రాబోయే పరిశ్రమలకు ప్రోత్సాహకరంగా నిలుస్తుందని అన్నారు. “భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే ఫార్చ్యూన్ 500 కంపెనీల పెట్టుబడులను ఆహ్వానించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. ఆ ప్రయత్నంలో భాగంగానే 108 దేశాలకు చెందిన ప్రతినిధులు,

## దొరసానిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేశ్




అమరావతి,: రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో క్షేత్రస్థాయి పర్యటనలు కొనసాగిస్తున్నారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల అభ్యసన ఫలితాలు, బోధన తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సంభాషించారు. ప్రభుత్వం అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యతో పాటు అంతర్జాతీయ వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తూ, “ఇరాన్-అమెరికా యుద్ధాన్ని

## ఉపఎన్నిక ముందు ప్రశాంత్ కిశోర్‌కు ఎదురుదెబ్బ..
# బీజేపీలోకి నలుగురు కీలక నేతలు

ఢిల్లీ,: బంకిపుర్ అసెంబ్లీ ఉపఎన్నికకు కొద్ది వారాల ముందు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) స్థాపించిన జన సురాజ్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలు బుధవారం బీజేపీలో చేరారు. బీజేపీ అభ్యర్థిపై పీకే స్వయంగా పోటీ చేస్తున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. బీజేపీలో చేరిన వారిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో జన సురాజ్ తరఫున పోటీ చేసిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త కేసీ సిన్హా, రితేష్ రంజన్, గోపాల్ సింగ్‌లతో పాటు జన సురాజ్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బ్రజ్ కిశోర్ సిన్హా కూడా ఉన్నారు. ఈ చేరికలపై బీహార్ బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సరయోగి హర్షం వ్యక్తం చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, విధానాలకు ఆకర్షితులై దేశవ్యాప్తంగా విపక్ష నేతలు బీజేపీలో చేరుతున్నారు. ఈ చేరికలు రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. పార్టీ మారిన నేతలు తమ నిర్ణయానికి గల కారణాలను వివరించారు. జాతీయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతోనే బీజేపీలో చేరినట్లు కేసీ సిన్హా పేర్కొనగా, ఇది తనకు సొంత ఇంటికి తిరిగి వచ్చినట్లుగా ఉందని రితేష్ రంజన్ వ్యాఖ్యానించారు. జన సురాజ్ పార్టీకి సరైన దార్శనికత, నాయకత్వం లేవని గోపాల్ సింగ్ విమర్శించారు. బీజేపీ నేత నితిన్ నబిన్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులు కావడంతో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో బంకిపుర్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నియోజకవర్గానికి జూలై 30న పోలింగ్ జరగనుండగా, ఆగస్టు 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఉప ఎన్నిక ద్వారానే ప్రశాంత్ కిశోర్ తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతుండటం గమనార్హం.

## హర్మూజ్ జలసంధికి ప్రత్యామ్నాయం..
# యూఏఈ వ్యూహాత్మక అడుగు

ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే, నౌకలు ప్రమాదకరమైన హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించాల్సిన అవసరం లేకుండానే నేరుగా యూఏఈకి సరుకు రవాణా చేసే వెసులుబాటు కలుగుతుంది. ఇరాన్, ఒమన్ దేశాల మధ్య ఉన్న ఇరుకైన హర్మూజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు అవసరాల్లో ఐదో వంతు రవాణా జరుగుతుంది. అయితే, గత కొన్ని నెలలుగా అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఘర్షణలు, వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడుల కారణంగా ఈ మార్గంలో సరుకు రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీని ప్రభావంతో, ప్రాంతీయ వాణిజ్యానికి కేంద్ర బిందువైన దుబాయ్‌లోని జెబెల్ అలీ పోర్టులో నౌకల రాకపోకలు కొన్ని సందర్భాల్లో 90 నుంచి 95 శాతం వరకు తగ్గినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సంక్షోభ పరిస్థితులను అధిగమించేందుకు యూఏఈ పకడ్బందీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఫుజైరాలోని ఈ నూతన పోర్టు నేరుగా గల్ఫ్ ఆఫ్ ఒమన్‌తో అనుసంధానమై ఉంటుంది. ఇక్కడికి చేరిన సరుకును సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన నగరాలకు రోడ్డు మార్గం ద్వారా సులభంగా తరలించవచ్చు. ఈ భారీ ప్రాజెక్టు కోసం వందల మిలియన్ డాలర్ల పెట్టుబడి అవసరమని, సుమారు 18 నెలల్లో ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంపొందించుకునే ఈ ప్రణాళికలో భాగంగా, షార్జాకు చెందిన 'గల్ఫ్‌టైనర్' సంస్థ సైతం సమీపంలోని ఖోర్ ఫక్కన్ పోర్టు విస్తరణ కోసం సుమారు 2 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి పెడుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితి నుంచి తమ ఆర్థిక వ్యవస్థను, సరఫరా వ్యవస్థను సురక్షితంగా కాపాడుకోవాలనే యూఏఈ దీర్ఘకాలిక లక్ష్యానికి ఈ పరిణామాలు అద్దం పడుతున్నాయి.

# స్వల్ప లాభాల్లో స్థిరపడ్డ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు

మొదటి పేజి తరువాయి

నిఫ్టీ-50 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభాల్లో ముగిశాయి. హిందాల్కో, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఎల్అండ్‌టీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ దాదాపు 1 శాతం పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. మరోవైపు నిఫ్టీ మెటల్ సూచీ 1 శాతానికి పైగా పడిపోయి అత్యధిక నష్టాలు నమోదు చేసింది. ఐటీ, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లు కూడా ఒత్తిడిలో కొనసాగాయి. అయితే ఫార్మా రంగం వరుసగా రెండో రోజు లాభపడగా, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ గత రెండు సెషన్ల నష్టాల నుంచి కోలుకుంది. మార్కెట్ నిపుణుల ప్రకారం 24,000 స్థాయి వద్ద బలమైన కొనుగోళ్లు రావడంతో నిఫ్టీ ఇంట్రాడే కనిష్ఠ స్థాయిల నుంచి కోలుకుంది. ఈ స్థాయి భవిష్యత్‌లో కీలక మద్దతుగా ఉండనుందని, అంతర్జాతీయ పరిణామాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, కమోడిటీ ధరలు మార్కెట్ దిశను ప్రభావితం చేసే అంశాలుగా ఉంటాయని వారు పేర్కొన్నారు.

# పోక్సో నిందితుడికి అతడి వల్లే బెయిల్..
# ఇదేనా మహిళల రక్షణ?: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మొదటి పేజి తరువాయి

మే 16వ తేదీనే బాధిత బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిందని... నిందితుడు ఎవరో, ఏం చేశాడో వివరించినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. నిందితుడు ముందస్తు బెయిల్ తెచ్చుకునే వరకు కూడా అతన్ని అరెస్ట్ చేయకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. ఎల్‌బీ నగర్ పోక్సో కోర్టు ఇచ్చిన బెయిల్ ఆర్డర్‌ను తాను పరిశీలించానని, అందులో చనిపోయిన బాలిక సోదరుడు బెయిల్‌ను వ్యతిరేకించినట్లు ఉందని ప్రవీణ్ కుమార్ చెప్పారు. కానీ, అసలు ఆ బాలికకు అన్నే లేదని, కేవలం ఒక అక్క మాత్రమే ఉందని పేర్కొంటూ.. లేని అన్న వచ్చి బెయిల్ వద్దని ఎలా చెబుతాడని ప్రశ్నించారు. పోక్సో రూల్స్ 2020 ప్రకారం నిందితుడు బెయిల్‌కు దరఖాస్తు చేసుకుంటే బాధితులకు నోటీసు ఇవ్వాలి. కానీ ఇక్కడ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉన్న వ్యక్తి కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి గౌడ్ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకుడి వల్లే షాబాద్ పోక్సో నిందితుడు రాజ్ కుమార్‌కు బెయిల్ వచ్చిందని, ఇలాంటి వారికి పీపీ పోస్టులు ఇస్తే మహిళలకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చడానికి వెళుతున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, ఇదే ఉత్సాహం నిందితులను అరెస్ట్ చేయడంలో ఎందుకు చూపించడం లేదని నిలదీశారు.

# రేవంత్ పాలనలో హైదరాబాద్ ఐటీ రంగం
# దిగజారుతోంది.. కాగ్నిజెంట్ విశాఖకు వెళుతోంది

మొదటి పేజి తరువాయి

వేగంగా పురోగమిస్తున్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా ఉన్న పరిస్థితి నుంచి రేవంత్ పాలనలో దిగజారే దాకా వెళుతోందన్నారు. 2014లో 50 వేల కోట్ల రూపాయలు ఉన్న ఐటీ ఎగుమతులను 2023లో 2 లక్షల కోట్లు దాటేలా కేటీఆర్ శ్రమించారు. 3 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయి నుంచి కేటీఆర్ 9 లక్షల ఐటీ ఉద్యోగాల స్థాయికి హైదరాబాద్‌ను మార్చారని గుర్తు చేశారు. ఇప్పుడు అందరూ సిగ్గుపడేలా పరిస్థితి మారిందన్నారు. రేవంత్ రెడ్డి 18 గంటలు కష్టపడి ఐటీ పరిశ్రమను చంపేసే పని చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌కు కాగ్నిజెంట్ రాంరాం అన్నదని... 15 వేల నుంచి 20 వేల ఉద్యోగాలు కల్పించే కాగ్నిజెంట్ విశాఖకు తరలుతోందని ఆరోపించారు. కాగ్నిజెంట్‌ను రెండు చోట్ల విస్తరించేలా గతంలో రెండు ఎంఓయూలు కుదిరాయి. అయినా కాగ్నిజెంట్ హైదరాబాద్ నుంచి విశాఖకు మారుతోందన్నారు. 7 వేల ఐటీ ఉద్యోగాలు తగ్గాయని భట్టి విక్రమార్క అసెంబ్లీలోనే చెప్పారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఉద్యోగాలను మింగేస్తున్నారని, కేటీఆర్ సగటున 60 వేల ఉద్యోగాలు పెంచితే రేవంత్ రెడ్డి 6 వేల ఉద్యోగాలు తగ్గిస్తున్నారన్నారు. ఇప్పటికే లక్షా 20 వేల ఉద్యోగాలు కోల్పోయామని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి ఏపీ సీఎంకు చప్రాసీనా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఐటీ మీద ఆధారపడుతున్న వారి పరిస్థితి ఏమిటని ఆరోపించారు. దావోస్ పోయి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద మాటలు చెప్పారని... ఆయన తెచ్చిన పెట్టుబడులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి
# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ

ఆ తర్వాత తనతో గొడవపడుతుందని భార్య, ఇద్దరు పిల్లలను చంపేసి, ఆపై తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ దారుణం వ్యవస్థీకృత వైఫల్యానికి నిదర్శనమని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పోక్సో కేసుల్లో దర్యాప్తులో నిర్దిష్ట కాలపరిమితిని పాటించాలని, సాక్ష్యాధారాలు తారుమారుకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సదరు కేసులో నిందితుడికి ముందస్తు బెయిల్ లభించడం, అదే సమయంలో బాధితుల కుటుంబానికి తగిన రక్షణ కల్పించడంలో పోలీసులు విఫలమవడంపై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. పోక్సో కేసులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు గతంలో పలుమార్లు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

# 50 నామినేటెడ్ పదవులు ఈ నెలలోనే భర్తీ
## - టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

రాష్ట్రంలో 50 నామినేటెడ్ పదవులను ఈ నెలలోనే భర్తీ చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ప్రస్తుతం మంచి పనితీరు కనబరిచిన వారిని రెన్యువల్ చేసే అవకాశం ఉందన్నారు. డీసీసీల పనితీరు బాగోలేకపోతే మార్చే అవకాశం ఉందని వెల్లడించారు. పార్టీ పదవులపై మీనాక్షి నటరాజన్‌తో చర్చించామని తెలిపారు. రెండు రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అవుతామన్నారు. మండల కమిటీలలో డీసీసీల రిపోర్ట్ ఫైనల్ అని స్పష్టం చేశారు. ఎంపీ రేణుకా చౌదరితో కూడా మాట్లాడానని మహేశ్ తెలిపారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టుగా రేణుక తనతో చెప్పారని అన్నారు. కానీ ఆ వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేశారు అని తెలిపారు. కూనంనేనితో తమకెలాంటి విభేదాలూ లేవన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలని చెప్పారు. ప్రతి చిన్న విషయానికీ గాంధీభవన్ కు రావటం మానుకోవాలని క్యాడర్‌కు సూచించారు.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి అమెజాన్ డేటా సెంటర్ మైలురాయి

మొదటి పేజి తరువాయి

ఆ ప్రయత్నంలో భాగంగానే 108 దేశాలకు చెందిన ప్రతినిధులు, 3 వేలకు పైగా కార్పొరేట్ దిగ్గజాలను ఆహ్వానించి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఇక్కడ నిర్వహించాం. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగాలన్నది మా కల. మా లక్ష్యం. దేశంలో 2.5 శాతం జనాభా ఉన్న తెలంగాణ ప్రస్తుతం దేశ జీడీపీకి 5 శాతం మేరకు తోడ్పాటును అందిస్తోందని, 2047 నాటికి 10 శాతం మేరకు అందించాలన్నది మా లక్ష్యం. లక్ష్యం నెరవేరాలంటే అందుకు పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉద్యోగావకాశాల కల్పన అవసరం. ఆ దిశగా లక్ష్యాలను నిర్దేశించుకుని తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం. ఈ విజన్ రూపకల్పనలో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు జాతీయ, అంతర్జాతీయ నిపుణుల సహకారం తీసుకున్నాం" అని ముఖ్యమంత్రి గారు వివరించారు. "పెట్టుబడిదారుల్లో విశ్వాసం కల్పించడానికి సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. 2025 డిసెంబర్‌లో రూపొందించిన పాలసీ మేరకు ఇప్పుడు అమెజాన్‌కు భూమి కేటాయించి ప్రభుత్వం చెప్పింది చేస్తుంది. 2034 లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రయాణం మొదలైంది. వచ్చే 14 ఏండ్లలో 7 బిలియన్ డాలర్లను అమెజాన్ పెట్టుబడులు పెడుతోంది. ప్రభుత్వ సంకల్పం నెరవేరే దిశగా 1 లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టాలి. అందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాలుగా అమెజాన్‌కు సహకరిస్తుంది. ఏది కావాలన్నా సమకూర్చుతాం. పెట్టుబడులపై ప్రతి నెలా సమీక్షిస్తాను" అని హామీ ఇచ్చారు. "ఒక లక్ష్యం నిర్దేశించుకున్న తర్వాత పాలసీలో పెరాలసిస్ రాకూడదు. అందుకే పెట్టుబడుల కోసం స్పష్టమైన పాలసీలు తెచ్చాం. టూరిజం, మెడికల్, స్పోర్ట్స్ పాలసీలు



తెచ్చాం. అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపించాలన్న ఆలోచనతోనే ఈ పాలసీలు తెచ్చాం. మా లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు, యంత్రాంగం కార్యోన్ముఖులై పనిచేస్తున్నారు. అమెజాన్ డేటా సెంటర్ తొలి మెట్టుగా పనిచేస్తుంది" అని చెప్పారు. "తెలంగాణ విజన్ మేరకు రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టాం. ఓఆర్ఆర్ లోపలి భాగం హైదరాబాద్ మహానగరంలో 1.34 కోట్ల జనాభా జీనవ స్థితిగతులను మెరుగుపరచడానికి, కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడానికి నగరంలోని కాలుష్య కారక పరిశ్రమలను బయటి ప్రాంతానికి తరలిస్తున్నాం. మూసీ నది ప్రక్షాళన చేపట్టాం. కాలుష్యాన్ని తగ్గించడానికి డీజిల్ ఇంధనంతో నడిచే 3 వేల ఆర్టీసీ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను సమకూర్చుతున్నాం. నగరంలో డీజిల్‌తో నడుస్తున్న 2 లక్షల ఆటోలను రెట్రోఫిట్టింగ్ ద్వారా మార్చడమే కాకుండా ఈవీలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వానికి ఏటా రూ. 1500 కోట్లు ఆదాయం కోల్పోతున్నప్పటికీ ఈవీలకు జీరో టాక్స్ అమలు చేస్తున్నాం. కాలుష్యం, వరదల వంటి ఢిల్లీ, ముంబయ్, బెంగళూరు, చెన్నై లాంటి మహానగరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌కు అలాంటి దుస్థితి రాకూడదని ప్రణాళికలు సిద్ధం చేశాం. కోర్ అర్బన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా, ఓఆర్ఆర్ అవతలి ప్రాంతం నుంచి రీజినల్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం పెరి అర్బన్ ఏరియాలో మాన్యుఫాక్చరింగ్ జోన్‌గా నిర్దేశించాం.." అని తెలిపారు. "ఈ ప్రాంతంలో అవసరాలకు తగినట్టుగా విద్యుత్, నీరు, భూమి, సాంకేతిక నైపుణ్యం కలిగిన యువతను సిద్ధం చేస్తే చైనాతో పోటీ పడటానికి వీలుగా మారుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు బయటి ప్రాంతం రూరల్ అగ్రికల్చర్ ఎకానమీని వృద్ధి చేయాలని సంకల్పించాం. ఇది మా విజన్. మా కమిట్‌మెంట్. మా డ్రీమ్. మా విజన్ సాధనలో రైతుల త్యాగం ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుంది. అభివృద్ధి కోసం భూములు ఇస్తున్న రైతులకు మరింత నష్టపరిహారాన్ని పెంచి గౌరవించాలి. వారికి మరింత భరోసా, వారిలో విశ్వాసం కల్పించాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు గారు వాకిటి శ్రీహరి గారు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, సలహాదారు రామకృష్ణా రావు గారు, అమెజాన్ ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమల్లోకి భారత్-యూకే ట్రేడ్ డీల్.. ఏవి చౌకగా దొరుకుతాయి.. ఏ రంగాలకు అధిక లాభమంటే..!

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు బ్రిటన్‌లో దిగుమతి సుంకాలతో సతమతమైన వేలాది భారత ఉత్పత్తులు ఇకపై సుంకాలు లేని ప్రవేశంతో యూరోప్, చైనా వంటి దేశాల ఉత్పత్తులకు గట్టి పోటీ ఇవ్వనున్నాయి. ముఖ్యంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కార్మిక-ఆధారిత రంగాలకు ఈ ఒప్పందం ఒక వరంలా మారనుంది. వస్త్రాలు, దుస్తులు, తోలు, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాలు, సముద్ర ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులు, ఆటో విడిభాగాలు, ప్రాసెస్డ్ ఫుడ్, రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయ ఉత్పత్తుల రంగాలకు భారీ ప్రోత్సాహం లభిస్తుంది. సుంకాల తొలగింపుతో లాభాల మార్జిన్లు పెరిగి, ఉత్పత్తి పెరిగి, తయారీ కేంద్రాల్లో కొత్త ఉద్యోగాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి. ఈ ఒప్పందంపై వయనా ప్రెసిడెంట్ కౌశల్ సంపత్ ఎన్డీటీవీతో మాట్లాడుతూ.. "భారత్-యూకే ఒప్పందం భారత ప్రపంచ వాణిజ్య ప్రయాణంలో ఒక కీలక మైలురాయి. ఇప్పటికే యూకే భారత ఐదో అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానంగా ఉన్నప్పటికీ, మన దిగుమతుల్లో దాని వాటా కేవలం 1 శాతమే. ఇది సమతుల్య వాణిజ్యానికి ఇంకా చాలా అవకాశాలు ఉన్నాయని సూచిస్తోంది. ఈ ఒప్పందం ముఖ్యంగా ఎంఎస్ఎంఈలకు కొత్త అవకాశాలను అందిస్తుంది" అని వివరించారు.

**సేవా రంగానికి నూతన ఉత్తేజం**

ఈ ఒప్పందం కేవలం వస్తువులకే పరిమితం కాలేదు. భారత ఐటీ కంపెనీలు, కన్సల్టింగ్ సంస్థలు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు, అకౌంటెంట్లు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, విద్యా సేవా ప్రదాతలకు యూకే మార్కెట్‌లోకి ప్రవేశం సులభతరం కానుంది. ఈ ఒప్పందంలో 137 సేవా ఉప-రంగాలు ఉన్నాయి. అంతేకాకుండా, 'డబుల్ కంట్రిబ్యూషన్ కన్వెన్షన్ (ఆజఆజ)' అనే నిబంధన భారత నిపుణులకు ఎంతో మేలు చేయనుంది. దీని ప్రకారం, యూకేలో తాత్కాలికంగా పనిచేసే భారత ఉద్యోగులు ఐదేళ్ల వరకు రెండు దేశాల్లోనూ సామాజిక భద్రతా చందాలు చెల్లించాల్సిన అవసరం లేదు.

**భారత్‌లో చౌకగా లభించనున్న వస్తువులు ఇవే**

వినియోగదారులకు ధరల తగ్గింపు వెంటనే కనిపించకపోయినా, దశలవారీగా సుంకాలు తగ్గడం వల్ల పలు బ్రిటిష్ ఉత్పత్తులు చౌకగా మారనున్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

- స్కాచ్ విస్కీ
- జిన్ ప్రీమియం బ్రిటిష్ కార్లు
- లగ్జరీ మోటార్‌సైకిళ్లు
- కాస్మొటిక్స్ చాక్లెట్లు, బిస్కెట్లు
- వైద్య పరికరాలు
- కొన్ని ఆహార ఉత్పత్తులు

ముఖ్యంగా లగ్జరీ కార్లపై ప్రస్తుతం 110 శాతం వరకు ఉన్న దిగుమతి సుంకాలు, రాబోయే సంవత్సరాల్లో కోటా విధానం కింద గణనీయంగా తగ్గుతాయి. అయితే, ఈ తగ్గింపులు దశలవారీగా ఉంటాయని గమనించాలి.

**దిగుమతుల ఆవల అసలు ప్రాధాన్యత**

చౌకగా లభించే లగ్జరీ వస్తువులు వార్తల్లో నిలిచినప్పటికీ, ఈ ఒప్పందం యొక్క నిజమైన ప్రాముఖ్యత ఎగుమతులలోనే ఉందని ఆర్థికవేత్తలు నమ్ముతున్నారు. ప్రపంచంలోని ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన యూకే మార్కెట్‌లోకి సులభమైన ప్రవేశం, ప్రపంచ వాణిజ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి నెలకొన్న తరుణంలో భారత తయారీదారులకు తమ ఎగుమతులను విస్తరించుకోవడానికి గొప్ప అవకాశం కల్పిస్తుంది. ఈ ఒప్పందం ద్వారా తయారీ, ఆర్థిక సేవలు, పునరుత్పాదక ఇంధనం, విద్య, టెక్నాలజీ రంగాలలో బ్రిటిష్ పెట్టుబడులు భారత్‌కు మరింతగా వస్తాయని అంచనా. అసోచామ్ అంచనా ప్రకారం ఈ ఒప్పందంతో 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు రెట్టింపు అయి 120 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఒప్పందాన్ని ఒక "చారిత్రక మైలురాయి"గా అభివర్ణించారు. ఇది రైతులు, కార్మికులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు అవకాశాలు సృష్టించి, 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనకు దోహదపడుతుందని ఆయన అన్నారు. అంతిమంగా ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థను అధునాతన ప్రపంచ మార్కెట్లతో మరింత లోతుగా అనుసంధానించడంలో ఒక వ్యూహాత్మక ముందడుగుగా నిలుస్తుంది.

# అది రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానం

మొదటి పేజి తరువాయి

"వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే, సొరంగంలో యంత్రం ఇరుక్కుపోయిన విషయాన్ని దాచిపెట్టి, ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు బోర్డు పెట్టి నాటకాలడారు. ప్రజలను ఇంత దారుణంగా మోసం చేస్తారా? వారి మోసానికి ప్రతీక అయిన ఆ ప్రారంభోత్సవ బోర్డును మ్యూజియంలో పెట్టి, ప్రజలకు శాశ్వతంగా గుర్తుండేలా చేస్తాను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య కాలంలో ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పూయని దుస్థితి ఉండేదని, పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని విమర్శించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాని దారుణమైన పరిస్థితిని సృష్టించారని మండిపడ్డారు. తాము ఎంతో కష్టపడి పూర్తి చేసిన పట్టిసీమ ప్రాజెక్టును 'వట్టిసీమ', 'దండగ' అని ఆనాడు ప్రతిపక్షంలో ఉండి విమర్శించిన వారే, అధికారంలోకి వచ్చాక దాని విలువను గుర్తించలేకపోయారని అన్నారు. "నేను ఆ రోజు వారి విమర్శలకు భయపడి ఉంటే, ఈ పదేళ్లలో కృష్ణా డెల్టా పరిస్థితి ఏమై ఉండేదో ఒక్కసారి ఆలోచించండి. పట్టిసీమ ద్వారా గడిచిన పదేళ్లలో 450 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణాకు తరలించి 13 లక్షల ఎకరాలను స్థిరీకరించాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**36 ప్రాజెక్టులు, 3 సంవత్సరాలు**



విమర్శలకే పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని జల సమృద్ధంగా మార్చేందుకు తమ ప్రభుత్వ బృహత్ ప్రణాళికను చంద్రబాబు ఆవిష్కరించారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 36 కీలక సాగునీటి ప్రాజెక్టులను రూ.35 వేల కోట్ల వ్యయంతో పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. "రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఇప్పటికే 37 సార్లు భౌతికంగా, 37 సార్లు వర్చువల్‌గా సమీక్షలు నిర్వహించాను. పునరావాసంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వాసితులకు న్యాయం చేస్తాం" అని హామీ ఇచ్చారు. తాను 1996లో శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ఈ ఏడాది సెప్టెంబర్ 1న ప్రారంభిస్తామని తెలిపారు. వీటితో పాటు వంశధార-నాగావళి-గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం తన చిరకాల స్వప్నమని, దానిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని పునరుద్ఘాటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, చింతలపూడి ఎత్తిపోతల, వరికపూడిశెల వంటి అనేక ప్రాజెక్టుల పూర్తికి నిర్దిష్ట తేదీలను ప్రకటించి, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని చాటుకున్నారు.

**మహనీయుల స్ఫూర్తితో ముందుకు**

ఈ సందర్భంగా డాక్టర్ కేఎల్ రావు, సర్ ఆర్థర్ కాటన్, శివరామకృష్ణయ్య, నందమూరి తారక రామారావు వంటి మహనీయులు సాగునీటి రంగానికి చేసిన సేవలను చంద్రబాబు స్మరించుకున్నారు. వారి దూరదృష్టి వల్లే ఈరోజు రాష్ట్రం అన్నపూర్ణగా నిలిచిందన్నారు. మంచి పనులు చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని, చెడును ఖండించాల్సిన బాధ్యత కూడా ప్రజలపై ఉందని హితవు పలికారు. తాము అధికారంలోకి వచ్చాక ధవళేశ్వరం, తుంగభద్ర బ్యారేజీల గేట్లను యుద్ధప్రాతిపదికన మార్పించామని, నిర్వహణ లోపాలను సరిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ రావు కుమారుడు విజయరావు కోరిన వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణాన్ని కూడా తప్పకుండా చేపడతామని హామీ ఇచ్చారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని, జల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

# చంద్రబాబు సిండికేట్లను
# కూకటివేళ్లతో పెకలిస్తాం: వైఎస్ జగన్

పశ్చిమ గోదావరి: కూటమి పాలనలో రైతాంగం తీవ్ర అవస్థలు పడుతోందని.. ఒక్క పంటకు గిట్టుబాటు ధర లేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం భీమవరంలో అక్వా రైతులతో ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అక్వా రంగం సమస్యల సుడిగుండంలో కూరుకుపోయింది. అ?క్వా రైతులు దీనావస్థలో ఉన్నారు. ధరల పెరుగుదల హేతుబద్ధంగా ఉండాలి. ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారు. దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ఉంది చంద్రబాబు ప్రభుత్వం తీరు అని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సిండికేట్‌లకు పండగే పండగ.. రైతన్నలకు కన్నీరే. ఇప్పుడు అదే జరుగుతోంది. రాష్ట్రంలో చంద్రబాబు సానుభూతిపరులే సిండికేట్‌గా ఏర్పడ్డారు. ఫీడ్, సీడ్ రేట్లు చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారు. చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోంది. ఆ సిండికేట్ చేతుల్లో రైతులు నలిగిపోతున్నారు అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్వా రంగంలో ఐదు లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. అందుకే మా ప్రభుత్వంలో రెగ్యులేటరీ బోర్ (అప్సడా) ఏర్పాటు చేశాం. సీడ్, ఫీడ్ మార్కెటింగ్‌లో సమస్యలు వస్తే పరిష్కరించాం. అక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందించాం. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకున్నాం. మద్దతు ధర తగ్గకుండా మానిటర్ చేశాం. ఐదేళ్లలో సబ్సీడీ కింద రూ.3,306 కోట్లు చెల్లించాం. ఇందులో చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.401 కోట్ల బకాయిల్ని మేమే చెల్లించాం. ఫీడ్‌రేట్లు, ధరల విషయంలో ఎప్పటికప్పుడు మానిటర్ చేశాం. 35 అక్వా ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు పెట్టాం. ఆర్బీకేల పరిధిలో ఫిషరీస్ అసిస్టెంట్‌లను నియమించాం.

మా హయాంలో అక్వా ఎగుమతుల విలువ రూ.20 వేల కోట్లు. బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డు కూడా అందుకున్నాం అని జగన్ గుర్తు చేశారు. కానీ, చంద్రబాబు మేం తెచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు ఏపీలో అక్వా రైతులు పరిస్థితి దయనీయంగా మారింది. ఈ రోజు కేజీ రొయ్య కౌంట్ రూ.230 దాటని పరిస్థితి. నాలుగు నెలల్లో ఫీడ్‌పై కేజీకి 14-16 రూపాయలు ఎడా పెడా పెంచేశారు. ఏకపక్షంగా ధరలు పెంచొద్దని అనేకసార్లు చెప్పాం. ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ వచ్చారు. రేట్లు పెంచితే పెంచారు.. తగ్గినప్పుడు తగ్గించరా?. ముష్టి వేసినట్లు రూ.2 లు తగ్గిస్తే సరిపోతుందా?. చంద్రబాబు తీరు వంద కొరడా దెబ్బలు కాదు.. 98 కొరడా దెబ్బలే అన్నట్లు ఉంది అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోనీ.. చంద్రబాబు అక్వా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా?. చంద్రబాబు ప్రతీ అడుగు మోసం.. మోసం. నరసాపురంలో మేం తెచ్చిన ఫిషరీస్ వర్సిటీని నిలిపివేశారు. రూపాయిన్నర విద్యుత్‌కు కోత పెట్టారు. రైతులకు ఇవ్వాల్సిన 12 వేల విద్యుత్‌కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. అక్వా రైతులకు కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌లు ఇవ్వడం లేదు. ఫలితంగా.. జనరేటర్‌లు పెట్టుకుని సాగు చేసే పరిస్థితి ఏర్పడింది. ఆఖరికి.. భీమవరం మెడికల్ కాలేజీ పనులు కూడా నిలిపివేశారు అని జగన్ అన్నారు. అక్వా రైతుల కష్టాలు నాకు తెలుసు.. నేనున్నాను. రైతుల కోసం ఉద్యమబాట పడతాం. మూడేళ్ల తర్వాత మన రైతు ప్రభుత్వం వస్తుంది. అప్పడాకు పూర్వవైభవం తెస్తాం. చంద్రబాబు సిండికేట్‌ను కూకటి వేళ్లతో సహా పెలికిస్తాం" అని వైఎస్ జగన్ ఉద్ఘాటించారు.

# 'అభయ' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనిత

అమరావతి,: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు చాలా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ఓ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని వేంపాడు టోల్ ప్లాజా సమీపంలోని భారతి కన్వెన్షన్‌లో 'అభయ' కార్యక్రమాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా 'అభయ' పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, 'మహిళల భద్రత - మా బాధ్యత' అంటూ అనకాపల్లి పోలీసులు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నో పోరాటాల వలన మహిళలకు స్వేచ్ఛ వచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ధైర్యం కల్పించడానికి 'అభయ' కార్యక్రమాన్ని పోలీసులు ప్రారంభించారని తెలిపారు. చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. శక్తి యాప్, శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. పిల్లలను తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని... కష్టపడి చదువుకొని, ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఈ సందర్భంగా పిల్లలకు ఆమె సూచించారు. ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని అనిత సూచించారు. ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే తక్షణమే 112కి కాల్ చేయాలని అన్నారు. చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని వివరించారు. బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకండి అంటూ పిల్లలకు హితవు పలికారు. ప్రతి పాఠశాల, కళాశాలల్లో కూడా అభయ ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

# దొరసానిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను
# ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

విద్యతో పాటు అంతర్జాతీయ వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తూ, "ఇరాన్-అమెరికా యుద్ధాన్ని ఎంతమంది గమనిస్తున్నారు?" అని ప్రశ్నించారు. శారీరక వ్యాయామం ప్రాముఖ్యతను వారికి వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నా భవిష్యత్ మీపైనే ఆధారపడి ఉంది. మీకు మంచి మార్కులు రాకపోతే, నా మంత్రి పదవికి మార్కులు కూడా పోయినట్లే" అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తల్లికి వందనం వంటి పథకాలతో పాటు పుస్తకాలు, యూనిఫాం వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీయగా, భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. అనంతరం పాఠశాల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. లెర్నింగ్ అవుట్‌కమ్స్‌లో పాఠశాలకు కేవలం 1.3 స్టార్ రేటింగ్ రావడంపై ప్రిన్సిపాల్ ఏ.ధనలక్ష్మిని ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై ఆరా తీసి, దీనిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పనితీరులో వెనుకబడిన పాఠశాలలపై ఎంఈవోలు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించాలని సూచించారు. ఏపీని విద్యలో ఒక మోడల్‌గా నిలపడమే లక్ష్యమని, దీనికి ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి 4 స్టార్ రేటింగ్ సాధిస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. తనిఖీ అనంతరం మంత్రి నారా లోకేశ్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఫొటోలు దిగారు.

# జులై 17న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

### -- ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి: కలెక్టర్ కృతికా శుక్లా



నేటి శుభోదయ 15 పల్నాడు జిల్లా నరసరావుపేట :జులై 17న జిల్లాలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రహదారులు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, వైద్య సేవలు, అగ్నిమాపక సదుపాయాలు, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లు ఎక్కడా లోపం లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# పంట బీమా గడువు జూలై 31 వరకు పొడిగింపు

### సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు




యాడికి జులై 15 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :మండలంలోని నిట్టూరు, కమలపాడు గ్రామాల్లో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) శ్రీ వెంకటరాముడు రైతులతో మాట్లాడారు. సాగు చేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పంట నమోదు (ఈ-క్రాప్) చేసుకోవాలని ఆయన సూచించారు. పత్తి, వేరుశనగ పంటలకు బీమా చేసుకోవడానికి వాస్తవానికి ఈరోజుతో గడువు ముగిసినప్పటికీ, రైతుల అభ్యర్థన మేరకు ఈ గడువును జూలై 31వ తేదీ వరకు పొడిగించినట్లు వెల్లడించారు. రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంటలకు బీమా చేయించుకోవాలని కోరారు.విత్తనాలు వేసి 20 రోజులు దాటుతున్నా వర్షాలు లేకపోవడంతో పంటలు కొంతవరకు బెట్ట (ఎండ తీవ్రత)కు గురవుతున్నాయని ఏడీఏ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో లీటర్ నీటికి 20 గ్రాముల యూరియా లేదా 5 గ్రాముల పొటాషియం నైట్రేట్, లేదా 5 గ్రాముల 19:19:19 కలిపి పంటలపై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఇలా చేయడం వల్ల మరో పది రోజుల పాటు వర్షాలు పడకపోయినా పంట బెట్టను తట్టుకొని నిలబడుతుందని వివరించారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు అక్కడి సిబ్బందిని సంప్రదించి వాటిని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారులు రమేష్, యతీష్, నిజాముద్దీన్‌లతో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లాలోని క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ఆర్థిక పోషకాహార సహాయం

### ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### : ఖమ్మం డిఎంహెచ్ఓ డాక్టర్ డి రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని క్షయ (టీబీ) వ్యాధి గ్రస్తులందరికీ కేంద్ర ప్రభుత్వ జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (ఎన్ టిఈపి) కింద అమలు చేయబడుతున్న 'నిక్షయ్ పోషణ్ యోజన (ఎన్ పివై) "పథకం ఒక గొప్ప వరమని, జిల్లాలోని అర్హులైన రోగులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఒక ప్రకటనలో కోరారు.ఈ పథకం ద్వారా టీబీ వ్యాధిగ్రస్తులకు చికిత్స కాలంలో మెరుగైన పోషకాహారం అందించడం కోసం నెలకు రూ 1,000 చొప్పున నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే జమ చేయడం జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, వ్యాధి నిర్ధారణ అయిన సమయంలో రూ 3,000 లు, 84 రోజుల చికిత్స పూర్తయిన తర్వాత మరో రూ 3,000 చొప్పున మొత్తం రూ 6,000 ఆర్థిక సహాయం లభిస్తుంది.పథకం ప్రగతి వివరాలు (2025 – 2026), 2025 లో సాధించిన ప్రగతి, గత ఏడాది 2025 లో కేంద్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు రూ 17,00,000 విడుదల చేసింది. దీని ద్వారా జిల్లాలోని 283 మంది నమోదిత టీబీ రోగులకు తలా రూ 6,000 చొప్పున ఆర్థిక సహాయం అందించి, వారు సక్రమంగా మందులు వాడేలా, త్వరగా కోలుకునేలా తోడ్పాటునందించాం అని తెలిపారు. 2026 ప్రస్తుత నిధులు , పురోగతి, ఈ ఏడాది (2026) కు గానూ ఖమ్మం జిల్లాకు అత్యధికంగా రూ 39,54,000 నిధులు విడుదలయ్యాయి. ప్రస్తుతానికి 460 మంది అర్హులైన రోగులను గుర్తించాం అని తెలిపారు. ఈ నెల చివరి నాటికి వారి బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు జమ చేసే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మరో 211 మంది రోగులకు రూ 3,000 చొప్పున, అలాగే 324 మంది రోగులకు రూ 6,000 చొప్పున నిధులు విడుదల చేయాలని రాష్ట్ర టీబీ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపాం. అక్కడ ఆమోదం లభించిన వెంటనే ఈ నిధులు కూడా బదిలీ చేయబడతాయి అని తెలిపారు. ఇవే కాకుండా, కొత్తగా గుర్తించిన మరో 189 మంది అర్హులైన టీబీ రోగుల వివరాల పరిశీలన జరుగుతోంది. ప్రక్రియ పూర్తి కాగానే వారికి కూడా నిధులు అందుతాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రుల్లో క్షయ (టీబీ) వ్యాధికి చికిత్స పొందుతున్న రోగులందరూ తమ వివరాలను నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. ఆర్థిక సహాయం నేరుగా మీ ఖాతాల్లో పడటానికి మీ ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ వివరాలను స్థానిక ఆరోగ్య కార్యకర్తలకు లేదా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అందించాల్సిందిగా కోరుతున్నాం అని తెలిపారు. క్షయ రహిత ఖమ్మం జిల్లా నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని, టీబీ రోగులు ఈ పోషకాహార పథకాన్ని ఉపయోగించుకుని ఆరోగ్యవంతులు కావాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆకాంక్షించారు.

# సింహాచలం గిరిప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్




సింహాచలం, నేటి శుభోదయ ::: దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ బుధవారం సింహాచలం క్షేత్రం గిరిప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలించారు. సింహాచలం కొండపై, కొండకింద ప్రాంతాలతో పాటు తొలిపావంచను సందర్శించి, గిరి ప్రదక్షిణ భక్తులు కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాల వద్ద బయటికి వెళ్ళే మార్గములో అదనపు క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని, భక్తులకు కొండ చుట్టూ షెల్టర్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, తాత్కాలిక విద్యుత్ దీపాల ఏర్పాటు తగిన స్థాయిలో చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొండపై ఈ నెల 27, 28 తేదీలలో గుడి చుట్టూ 3 సార్లు ప్రదక్షిణ చేసే భక్తులకు, దర్శనం చేసుకొనే భక్తులకు చేయవలసిన ఏర్పాట్ల గురించి నిర్దుష్టమైన సూచనలు చేశారు.

# ఎక్మో విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం

### – చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం అందుబాటులోకి

### – యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ వెల్లడి




ఖమ్మం, నేటి శుభోదయ ::: యశోద మెడికల్ సెంటర్ ఖమ్మం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ మాట్లాడుతూ తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో , ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో 'ఎక్మో' ( కృత్రిమ గుండె – ఊపిరితిత్తుల పరికరం ) విధానం ఒక సంజీవనిలా మారుతోందని తెలిపారు . ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం యొక్క విశిష్టతను, మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు . ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి , చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు . ప్రాణం నిలిపే 'ఎక్మో' (కృత్రిమ శ్వాస వ్యవస్థ) విధానం చివరి దశ 'ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్' లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ 'వెనో – వీనస్ ఎక్మో' లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని అన్నారు . ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుంది . ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుంది . ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు , దాత దొరికేవరకు ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైనదని డాక్టర్ తపస్వి వివరించారు . సెకన్ల సమన్వయంతో సాగే అవయవ మార్పిడి ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ . రక్తం గడ్డకట్టడం , అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ గుండె – ఊపిరితిత్తుల నిపుణులు , అనస్థీషియా వైద్యులు , ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని , ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని , ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు . విజయవంతమైన రికవరీ విధానం శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం, వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి , కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని, ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ (రిహాబిలిటేషన్) ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని డాక్టర్ తపస్వి వివరించారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ పరమేష్ , అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ పాల్గొన్నారు .

# ఆయిల్ పామ్ రంగంలో ఉత్తమ వ్యవసాయ పద్ధతుల అధ్యయనం

### – ఖమ్మం జిల్లాలో సీఆర్‌బీ ప్రతినిధుల బృందం పర్యటన



ఖమ్మం, నేటి శుభోదయ :::ఆయిల్ పామ్ రంగ అభివృద్ధికి మార్గదర్శకంగా ఈ అధ్యయనం దోహదపడుతుందని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి యం.వి.మధుసూదన్ తెలిపారు. సెంటర్ ఫర్ రెస్పాన్సిబుల్ బిజినెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఆయిల్ పామ్ రంగంలో అమలవుతున్న ఉత్తమ వ్యవసాయ పద్ధతులు, వినూత్న కార్యక్రమాలు, రైతుల అనుభవాలను నమోదు చేసి అధ్యయనం చేయడానికి 2026 జూలై 13 నుండి 17 వరకు ప్రత్యేక అధ్యయన కార్యక్రమం నిర్వహించబడుతోందనిఅని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలో రఘునాధపాలెం, బాలపేట లోని మానుకొండ రాధా కిషోర్ , తాత రఘురాం ఆయిల్ పామ్ తోటలను, తిరుమలాయపాలెం, కొక్కిరేణి గ్రామంలోని వేమ వేంకటేశ్వర రావు ఆయిల్ పామ్ తోటను, కొణిజర్ల మండలం లోని ఆయిల్ పామ్ నర్సరీ ని సీఆర్‌బీ ప్రతినిధుల బృందం పర్యటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ ఫెడ్ అధికారి అశోక్, ఇతర సభ్యులతో కూడిన సీఆర్‌బీ ప్రతినిధుల బృందం సందర్శించి, ఆయిల్ పామ్ సాగు పురోగతి, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సాంకేతిక పద్ధతులు, రైతుల అనుభవాలు, ఆయిల్ పామ్ విలువ శ్రేణికి సంబంధించిన అంశాలను పరిశీలించింది.పర్యటన సందర్భంగా ఆయిల్ పామ్ రైతుల క్షేత్రాలు, నర్సరీలు, ప్రాసెసింగ్ మిల్లులను సందర్శించడంతో పాటు రైతులు, అధికారులు, ఇతర భాగస్వాములతో సమావేశాలు నిర్వహించి ఆయిల్ పామ్ సాగులో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను నమోదు చేయనున్నారు.ఈ అధ్యయనంలో ముఖ్యంగా నీటి నిర్వహణ, నేల ఆరోగ్య పరిరక్షణ, సమీకృత చీడపీడల నిర్వహణ (ఐపిఎం), కార్మిక సంక్షేమం, భద్రతా పద్ధతులు, సుస్థిర వ్యవసాయ విధానాలు వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి యం.వి.మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, నాణ్యమైన మొక్కలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర సేవలను అందిస్తున్నదని తెలిపారు. ఈ అధ్యయనం ద్వారా తెలంగాణలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంతో పాటు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ అధ్యయనం తుది ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర ఆయిల్ పామ్ సాగులో అమలవుతున్న ఉత్తమ వ్యవసాయ పద్ధతులు, విజయవంతమైన కార్యక్రమాలు మరియు రైతుల అనుభవాలను ప్రతిబింబించే సమగ్ర అధ్యయన నివేదిక రూపొందించబడుతుంది. ఇది భవిష్యత్తులో ఆయిల్ పామ్ రంగ అభివృద్ధికి మార్గదర్శకంగా ఉపయోగపడనుంది అని తెలిపారు.

# రాష్ట్ర భూగర్భ గనులు ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర కి ఘన స్వాగతం



అనంత పురం జూలై 15 నేటి శుభోదయ :అనంతపురం నగరంలోని ఆర్‌డబి అతిథి గృహంలో బుధవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూగర్భ గనులు ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ని, రాష్ట్ర వర్ఫ్ బోర్డ్ సంక్షేమ శాఖ సలహాదారు ఫరూక్ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించిన జరిగింది.ఈ సందర్భంగా జిల్లాఅభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రితో ఎంపీ ఆత్మీయంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి సాధించిన యువతే దేశభవిష్యత్తు



గుడివాడ, జులై 15 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) నైపుణ్యాభివృద్ధి సాధించిన యువతే దేశ భవిష్యత్తుకు అత్యంత బలమని ప్రముఖ కెమిస్ట్, రోటరీ నాయకులు యలమంచిలి రెడ్డయ్య చౌదరి పేర్కొన్నారు. యువ నైపుణ్యాల అంతర్జాతీయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కమ్యూనికేషన్, డిజిటల్ పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వం జట్టు భావన, సమయపాలన క్రమశిక్షణ, వంటి ఐదు అంశాలపై జీవితానికి దగ్గరైన ఉదాహరణలను ఉదహరిస్తూ వారికి వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆలోచనా విధానం, సృజనాత్మకత శాస్త్రీయ దృక్పథాన్ని కొనియాడుతూ మరింత ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ప్రోత్సహించారు. విద్య ఉద్యోగాన్ని ఇస్తుందని, నైపుణ్యం విజయాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శరత్, వైస్ ప్రిన్సిపాల్, రోటరీ అధ్యక్ష కార్యదర్శులు గుళ్లపల్లి కిరణ్ బాబు, గండు నరేష్, మాజీ సహాయ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి,పూర్వ అధ్యక్షులు బలుసు శంకర్రావు తదితరులు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

# తక్షణమే స్పందించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్, శ్రీజ లకు ప్రజల ప్రశంసలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన ఓ అత్యవసర పరిస్థితిలో అధికారులు మానవత్వంతో స్పందించి ఒక అధికారికి సకాలంలో వైద్య సహాయం అందించారు.విషయంలోకి వెళితే ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలానికి చెందిన వ్యవసాయ శాఖ అసిస్టెంట్ (ఏఈ)కు కలెక్టరేట్‌లో ఉన్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు లక్షణాలు కనిపించాయి. ఈ విషయాన్ని గమనించిన లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ శ్రీజ వెంటనే స్పందించి, అక్కడే విధుల్లో ఉన్న సీహెచ్‌వో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తో కలిసి అత్యవసర వైద్య సహాయం అందేలా చొరవ తీసుకున్నారు.డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తక్షణ చికిత్స అందించడంతో బాధిత అధికారికి ప్రాథమిక వైద్య సహాయం సకాలంలో లభించింది. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన కలెక్టరేట్‌కు వచ్చిన ప్రజలు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, అదనపు కలెక్టర్ శ్రీజ చూపిన అప్రమత్తత, మానవత్వాన్ని అభినందిస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమయానికి స్పందించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం కలిగిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# గుండెపోటు వచ్చిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు

### –గుండెపోటు వ్యక్తికి రూ.40 వేల ఉచిత ఇంజెక్షన్

గుడివాడ, జులై 15 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గుండెపోటుతో అత్యవసరంగా చేరిన ఓ రోగికి రూ.40 వేల విలువైన ప్రాణరక్షక ఇంజెక్షన్‌ను ఉచితంగా అందించి వైద్యులు ప్రాణాపాయం నుంచి కాపాడారు.ప్రభుత్వ సేవ్ హార్ట్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉన్న ఖరీదైన ఇంజెక్షన్‌ను గోల్డెన్ అవర్‌లో అందించడం వల్ల రోగి కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు.రోగి తీవ్రమైన గుండెనొప్పితో ఆసుపత్రికి చేరుకోగా, వైద్య బృందం వెంటనే పరీక్షలు నిర్వహించి గుండె రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టినట్లు గుర్తించింది. అనంతరం ఆలస్యం చేయకుండా ప్రాణరక్షక ఇంజెక్షన్‌ను ఇచ్చి చికిత్స అందించారు. దీంతో గుండెకు రక్తప్రసరణ సాధారణ స్థితికి చేరి రోగి ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ చికిత్సకు వేలాది రూపాయలు ఖర్చవుతుండగా ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా అందించడం పట్ల రోగి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సకాలంలో స్పందించి సమర్థవంతంగా చికిత్స అందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని పలువురు అభినందించారు. ప్రభుత్వం పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించాలనే లక్ష్యానికి ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.

# రైతుల పంటల మార్కెటింగ్ బాధ్యత ప్రభుత్వాలదే

### --- కార్పొరేట్ కంపెనీల లాభాలకు రైతులను బలి చేయడం తగదు

### – రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు విజయవంతానికి సహకరించిన అందరికీ ధన్యవాదములు – అభినందన సభలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య




ఏలూరు, నేటి శుభోదయ ::: రైతుల పంటల మార్కెటింగ్ బాధ్యత ప్రభుత్వాలదేనని, కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం రైతులను బలి చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు జయప్రదం చేసిన వలంటీర్లకు,కార్యకర్తలకు అభినందన సభ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి.ప్రసాద్ అధ్యక్షతన ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయం హాలులో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు ఏలూరులో ఘనంగా నిర్వహించిన ఆహ్వాన సంఘం కమిటీ వారికి, వాలంటీర్స్ గా సేవలు అందించిన వివిధ సంఘాల వారికి, పెద్దలు,ప్రముఖులు, దాతలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదములు తెలియజేశారు. రాష్ట్ర రైతు ఉద్యమానికి ఈ మహాసభలు ఎంతగానో తోడ్పడతాయని చెప్పారు. ఈ రైతు రాష్ట్ర మహాసభల్లో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఏడు కమీషన్లుగా చర్చించామని,పంటల వారీగా ఆయా పంటల రైతుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని పంటల రైతుల సమస్యలపై, సాగునీటి ప్రాజెక్టుల సమస్యలపై, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించామని చెప్పారు. మహాసభలో చేసిన తీర్మానాలు అనుగుణంగా రైతాంగ సమస్యలపై సంబంధిత రాష్ట్ర మంత్రులకు, రాష్ట్ర ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు వివరించారు. రైతులు కష్టపడి పండించిన పంటలు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంటల మార్కెటింగ్ అంతా ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో ఉండడం వలన వారి కబంధహస్తాల్లో రైతు నలిగిపోతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలంలో మొక్కజొన్న, కందులు, శనగలు, వర్జీనియా పొగాకు, మామిడి,జీడి మామిడి,పత్తి,కోకో,రొయ్యలు తదితర పంటల రైతులు మార్కెటింగ్ మాయాజాలంతో నష్టపోయారని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలోని రైతులు రోజురోజుకి సంక్షోభంలో కూరుకు పోతున్నారని, ఈ సంక్షోభ కాలంలో రైతును రక్షించుకునేందుకు సమస్యల పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. కార్మిక,కర్షక ఐక్యతతో ముందుకు సాగుదామని చెప్పారు. అసంపూర్ణంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, సిఐటియు నాయకులు కె. పోశమ్మ, పంపన రవికుమార్, ఎం.ఇస్సాకు, ప్రజానాట్యమల జిల్లా కార్యదర్శి పి.మంగరాజు, ఐద్వా నాయకురాళ్లు హైమావతి, అరుణ కుమారి, వివిధ సంఘాల నాయకులు సిహెచ్. సుందరయ్య, ముస్తఫా ఆలీ, జి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా రహదారుల అభివృద్ధికి కేంద్రమంత్రికి తుమ్మల లేఖలు

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి నాలుగు ప్రత్యేక లేఖలు
- ఖమ్మం- అశ్వారావుపేట రహదారి నాలుగు వరుసలుగా మార్పు- ఔటర్ బైపాస్‌లో మిగిలిన 7 కి.మీ లింకుకు మంజూరు కోరిన మంత్రి - కొత్తగూడెం- పాల్వంచలకు 25 కి.మీ బైపాస్ ప్రతిపాదన - భద్రాచలం పట్టణానికి రూ.25 కోట్లతో బైపాస్, తక్కువ వ్యయంతో శాశ్వత పరిష్కారం



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి, ప్రయాణికుల భద్రత లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరీకి నాలుగు ప్రత్యేక లేఖలు రాశారు. ఖమ్మం-అశ్వారావుపేట రహదారి నాలుగు వరుసలుగా మార్పు, ఖమ్మం ఔటర్ బైపాస్‌లో మిగిలిన లింకు మంజూరు, కొత్తగూడెం-పాల్వంచ పట్టణాలకు బైపాస్ నిర్మాణం, భద్రాచలం పట్టణానికి బైపాస్ మంజూరుపై ఈ లేఖల్లో ఆయన వివరించారు.

**- భద్రాచలం పట్టణానికి బైపాస్, కరకట్ట హైవేతో పోలిస్తే అత్యంత తక్కువ ఖర్చు**

ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సహా పలు ఉత్తరాది రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి-30 ప్రస్తుతం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఉన్న భద్రాచలం పట్టణం నడిబొడ్డు గుండా వెళ్తోందని మంత్రి తుమ్మల తెలిపారు. ఇసుక లారీలు, పారిశ్రామిక, వ్యవసాయ వాహనాలతో పాటు ఏటా భారీ సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీ కలగలిసి తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. 10 కిలోమీటర్ల పరిధిలోనే తొమ్మిది ప్రమాద ప్రాంతాలు (బ్లాక్‌స్పాట్లు) ఏర్పడి, ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన పండుగల సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం భారీ వాహనాలను గంటల తరబడి నిలిపివేయాల్సి రావడంతో భక్తులకు తీవ్ర అసౌకర్యం, సరుకు రవాణాకు ఆలస్యం, రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల భద్రాచలం కరకట్ట మీదుగా ప్రత్యామ్నాయ హైవే నిర్మాణ ప్రతిపాదన తెరపైకి వచ్చినా, దానికి రూ.120 కోట్ల భారీ వ్యయం అవుతుందని మంత్రి గుర్తుచేశారు. అదే భద్రాచలం పట్టణానికి ప్రత్యేక బైపాస్ రోడ్డు నిర్మిస్తే కేవలం రూ.25 కోట్లతోనే పూర్తి చేయవచ్చని, ఖర్చు తక్కువగా ఉండటమే కాకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ బైపాస్‌తో దీర్ఘకాలిక ట్రాఫిక్ రవాణాకు, ముఖ్యంగా భారీ వాణిజ్య వాహనాలకు పట్టణం గుండా వెళ్లే అవసరం తప్పుతుందని, భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణం లభిస్తుందని, ప్రమాదాలు గణనీయంగా తగ్గి, ప్రయాణ సమయం ఆదా అవుతుందని, సరుకు రవాణా మెరుగుపడి ప్రాంత పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎన్‌హెచ్-30 వ్యూహాత్మక ప్రాధాన్యతను, భద్రాచలంలో రహదారి భద్రత అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని బైపాస్ నిర్మాణానికి పరిపాలన, ఆర్థిక అనుమతులు తక్షణమే మంజూరు చేయాలని మంత్రి కోరారు.

**- ఖమ్మం- శ్వారావుపేట నాలుగు వరుసలుగా మార్చాలి**

జాతీయ రహదారి 365బీబీలోని ఖమ్మం-అశ్వారావుపేట మార్గాన్ని, జాతీయ రహదారి 563లోని వరంగల్-ఖమ్మం మార్గాన్ని తొలుత నాలుగు వరుసలుగా విస్తరించాలని ప్రతిపాదించినట్లు మంత్రి గుర్తుచేశారు. అయితే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) ప్రస్తుత రహదారుల విస్తరణకు బదులు ఖమ్మం-దేవరపల్లి (365బీజీ), వరంగల్-ఖమ్మం (163జీ) పేరుతో కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ రహదారులను చేపట్టిందని తెలిపారు. దీంతో ప్రస్తుత 365బీబీ, 563 రహదారుల విస్తరణ పక్కనపెట్టినట్లు వివరించారు. ఖమ్మం, వెంకటాయపాలెం, తనికెళ్ల, కొణిజర్ల, పల్లిపాడు, వైరా, పినపాక, తల్లాడ, అంజనాపురం, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, గంగారం, మండలపల్లి, అశ్వారావుపేట తదితర జనావాసాల గుండా సాగే ఈ 122 కిలోమీటర్ల రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి కొనసాగుతుందని, సుమారు 40 బ్లాక్‌స్పాట్లు ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజా భద్రత, ప్రాంత అభివృద్ధి దృష్ట్యా ఈ మార్గాన్ని కేంద్ర రహదారుల శాఖకు (మోర్త్) తిరిగి అప్పగించి, నాలుగు వరుసల పనులకు ప్రత్యేక కేసుగా పరిగణించి మంజూరు చేయాలని కోరారు.

**ఖమ్మం ఔటర్ బైపాస్‌లో మిగిలిన 7 కిలోమీటర్ల లింకు**

గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణంతో ఖమ్మం పట్టణానికి పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయ దిశల్లో బైపాస్ ఏర్పడిందని, సూర్యాపేట-ఖమ్మం నాలుగు వరుసల రహదారి, ఖమ్మం-కురవి (365ఏ) పనులతో ఉత్తర భాగం కూడా పూర్తవుతుందని మంత్రి తెలిపారు. దీంతో ప్రతిపాదిత ఖమ్మం ఔటర్ బైపాస్‌లో దాదాపు 80 శాతం సిద్ధమైందని, అయితే ఖమ్మం-కురవి మార్గానికి, వరంగల్-ఖమ్మం (163జీ) మార్గానికి మధ్య ఆగ్నేయ దిశలో 7 కిలోమీటర్ల కీలక అనుసంధాన లింకు మిగిలి ఉందని వివరించారు. ఖమ్మం-కురవి మార్గాన్ని అమరావతి-నాగపూర్ గ్రీన్‌ఫీల్డ్ హైవే లింకుతో అనుసంధానిస్తే ఖమ్మం చుట్టూ నిరంతర రింగ్ రోడ్డు పూర్తిస్థాయిలో సాకారమవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ లింకు పూర్తయితే ఖమ్మం చుట్టూ అన్ని జాతీయ రహదారుల మధ్య నిరంతర అనుసంధానం ఏర్పడి, పట్టణంలోకి భారీ వాహనాల రాకపోకలు తగ్గి, రద్దీ, ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. గత రెండు వార్షిక ప్రణాళికల్లో ఈ ప్రతిపాదన చేర్చినా నిధులు మంజూరు కాలేదని గుర్తుచేస్తూ, ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెట్టిన నేపథ్యంలో మిగిలిన లింకుకు ప్రాధాన్యతపై పరిపాలన, ఆర్థిక అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

**- కొత్తగూడెం, పాల్వంచలకు బైపాస్ అవసరం**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల మీదుగా సాగే జాతీయ రహదారి 30, ప్రస్తుతం కొత్తగూడెం, పాల్వంచ పారిశ్రామిక పట్టణాల నడిబొడ్డు గుండా వెళ్తుండటంతో తీవ్ర ట్రాఫిక్ రద్దీ, ప్రమాదాలు, పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి తెలిపారు. ఇసుక లారీలు, పారిశ్రామిక, వ్యవసాయ వాహనాల రాకపోకలతో సుమారు 23 బ్లాక్‌స్పాట్లు ఏర్పడి ప్రాణనష్టం సంభవిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరెల్లి -కొత్తగూడెం మధ్య ఎన్‌హెచ్-930 పూర్తయితే ట్రాఫిక్ మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కారుకొండ, సూరారం, రామవరం, లక్ష్మీదేవిపల్లి, ఓల్డ్ పాల్వంచ, జగన్నాథపురం మీదుగా 25 కిలోమీటర్ల బైపాస్ నిర్మించి, ఎన్‌హెచ్-930పి, ఎన్‌హెచ్-30లను అనుసంధానించాలని మంత్రి ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టుతో రహదారి భద్రత మెరుగుపడటంతో పాటు, ప్రయాణ సమయం తగ్గి, పారిశ్రామిక, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని పేర్కొంటూ, ప్రాధాన్యతపై మంజూరు ఇవ్వాలని కోరారు.

# కారంపూడి కేజీబీవీలో విద్యార్థినులకు కంటి పరీక్షలు

నేటి శుభోదయ 15 జూలై పల్నాడు జిల్లా కారంపూడి



కారంపూడి: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఆర్‌సీహెచ్ కార్యక్రమం పరిధిలో బాలికల కంటి ఆరోగ్యాన్ని పరిశీలించి, కళ్లజోళ్లు అవసరమైన విద్యార్థినులను గుర్తించి రిఫరల్ చేశారు. అలాగే స్వల్ప కంటి సమస్యలు ఉన్న విద్యార్థినులను గుర్తించి వారికి తగిన ఆరోగ్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.కే. అఫ్రీన్, హెల్త్ సూపర్వైజర్లు టి.యల్. మస్తాన్ వలి, యం .లాలునాయక్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో ఉన్న ఆక్వా రైతులను ఆదుకోవాలి

- రొయ్యలు,చేపలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి
- పెంచిన ఆక్వా మేత ధరలు తగ్గించాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్



ఏలూరు, నేటి శుభోదయ ::: ఆక్వా రంగం,ఆక్వా రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, సంక్షోభంలో ఉన్న ఆక్వా రైతులను అన్ని విధాలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కలిదిండిలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆక్వా రైతుల సమస్యలపై రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వీరవల్లి భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రంప్ సుంకాలు, అమెరికా సాగిస్తున్న యుద్ధాలు వలన ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పారు. అయితే ఇక్కడ వ్యాపారులు, ఎగుమతి దారులు సిండికేట్ గా మారి రొయ్యలు, చేపలకు తక్కువ ధరలు ఇవ్వడం వలన ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. సిండికేట్ వ్యాపారాన్ని అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. పైగా ఇటీవల ఫీడ్ కంపెనీలు ఆక్వా మేత ధరలను విపరీతంగా పెంచి వేయడం దారుణమన్నారు. దీనివలన ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రొయ్యల మేత ధరలు కిలోకు రూ.10 లు వరకు పెంచారన్నారు. పెంచిన ఆక్వా మేత ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన ఫీడ్, నాణ్యమైన సీడ్ రైతులకు అందించాలని కోరారు. నష్టపోతున్న ఆక్వారైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునే చర్యలు చేపట్టాలన్నారు. రొయ్యలు,చేపలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆక్వా రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహంకాళీరావు, పలువురు రైతు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీలంక పర్యటనకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

-కొలంబో విమానాశ్రయంలో ఘన స్వాగతం




**అవనిగడ్డ, శ్రీలంక,జులై 15 ( అజాయ్ నారగని - నేటి శుభోదయ ) శ్రీలంక పర్యటనకు వెళ్లిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కు కొలంబో విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతి నిత్యానందరావు, రిజిస్ట్రార్ హనుమంతరావు, డి.విజయభాస్కర్, అనురాధ విమానాశ్రయం చేరుకున్నారు. వారికి శ్రీలంక తెలుగు కాంగ్రెస్ అధ్యక్షులు అన్బ్యాజగన్, కలవి భూషణ్, రత్న ప్రభృతులు ఆత్మీయ స్వాగతం పలికారు.**

# 2027 మార్చికల్లా పోలవరం ఫేజ్-1 పూర్తి లక్ష్యం



ఏలూరు, నేటి శుభోదయ ::: గోదావరి పుష్కరాలకు ముందుగానే 2027 మార్చి నాటికి పోలవరం ఫేజ్-1 ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యాచరణను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై సీఎం ఎప్పటికప్పుడు అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ, నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ పోలవరం రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన బహుళార్థ సాధక ప్రాజెక్టు అని, నెలల వారీగా, తేదీల వారీగా లక్ష్యాలు నిర్దేశించి పనులు వేగవంతం చేస్తున్నారని చెప్పారు. నిర్ణయించిన గడువులోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశానికి అంకితం చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు.

**-- వైసీపీపై విమర్శలు**

2019--2024 మధ్య వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టు పురోగతి పూర్తిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే బడేటి చంటి ఆరోపించారు. ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

**--- సంక్షేమంపై రాజకీయాలు తగవు**

సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ చేస్తున్న విమర్శలు రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆయన పేర్కొన్నారు. పరామర్శల పేరుతో ప్రజలను మరోసారి తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మాత్రం పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు.

**--- ముద్రగడకు నివాళి**

మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతిపై ఎమ్మెల్యే బడేటి చంటి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తాను నమ్మిన సిద్ధాంతాల కోసం రాజీపడకుండా పోరాడిన పట్టుదల గల నాయకుడిగా ముద్రగడను కొనియాడుతూ, ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు.

# గుడివాడ ఓటర్ల జాబితా సవరణ పూర్తి..

డ్రాఫ్ట్‌లో 1.82 లక్షల మంది.-ఆర్డీవో బాలసుబ్రమణ్యం




గుడివాడ, జులై 15 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ ) ఈ నెల 14వ తేదీ వరకు అందిన అన్ని దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సంఘం అదనంగా మరో 10 రోజులు గడువు పొడిగించిందని చెప్పారు. గుడివాడ పట్టణం, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మొదటి విడత ఎన్యుమరేషన్‌లో శాశ్వత వలస కారణంగా 4,998 మందిని, అలాగే చిరునామా మారిన లేదా అందుబాటులో లేని ఓటర్లను గుర్తించామన్నారు. ఇప్పటివరకు గుడివాడ నియోజకవర్గ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌లో 1,82,634 మంది పేర్లు నమోదయ్యాయన్నారు. చనిపోయిన వారి కింద 7,117 మందిని, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లున్న 3,892 కేసులను తొలగింపు జాబితాలో చేర్చామని వివరించారు. ఇంకా పేరు నమోదు చేసుకోని వారు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఫారం సమర్పించి డ్రాఫ్ట్ జాబితాలో పేరు చేర్పించుకోవచ్చనీ తెలిపారు. ఒకవేళ ఇప్పుడు మిస్ అయినా 31వ తేదీన విడుదలయ్యే తుది డ్రాఫ్ట్‌లో కొత్తగా పేరు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏవైనా సందేహాలుంటే ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌తో పాటు గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు తహశీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీస్ మరియు ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను సంప్రదించాలని ఓటర్లకు ఆర్డీవో బాలసుబ్రమణ్యం సూచించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



/చింతూరు, నేటి శుభోదయ ::: మండల వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని అలానే ఇతర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఐ టి డి ఏ ముందు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామలక్ష్మి, జిల్లా అధ్యక్షులు పుష్ప, జిల్లా గౌరవ అధ్యక్షులు శాంతిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి. మధ్యాహ్నం భోజన కార్మికులకి పెండింగ్ వేతనాలు చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. రోజువారి మెస్ చార్జీలను ఒక్కొక్కర విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలి. కనీస వేతనం అమలు చేయాలి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. బ్యాంకుల్లో స్టేట్మెంట్లు ఇవ్వాలి. ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలి. అని అన్నారు. అనంతరం తదితర డిమాండ్ తో కూడిన వినతి పత్రానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ నా పరిధిలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం చేస్తాను మిగతావి ప్రభుత్వాన్ని దృష్టికి కూడా తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్. మండల కమిటీ సభ్యులు చింత రాంబాబు. మధ్యాహ్న భోజన కార్మికులు కుంజా లక్ష్మి. సోడి గంగమ్మ. సున్నం ఇరుమమ్మ. తదితరులు పాల్గొన్నారు.




# మహిళల భద్రత మనందరి బాధ్యత

: ఎ యస్ పి హేమంత్



చింతూరు, నేటి శుభోదయ ::: మహిళల భద్రత మనందరి బాధ్యత అని చింతూరు ఏ యస్ పి హేమంత్ పేర్కొన్నారు. చింతూరులో బుధవారం మహిళల భద్రతపై స్థానికులు చే ర్యాలీ నిర్వహించారు. మహిళలపై జరుగుతున్న మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని ఎ యస్ పి పేర్కొన్నారు. మహిళల భద్రత గూర్చి అవగాహన సదస్సును చింతూరు గ్రామం లోని వారాంతపు సంతలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహిళలను, విద్యార్థినులను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ కొంతమంది మోసగాళ్లు మొబైల్ ద్వారా మహిళలను ట్రాప్ చేసి మోసగిస్తారని మొబైల్ తో అప్రమత్తంగా ఉండాలని అలాంటివారు ఎవరైనా మహిళలను అల్లరి పెడితే తమ దృష్టికి తేవాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. .మొబైల్ వాడకం పెరుగడం వల్ల మోసాలు కూడా అంతే స్థాయి లో పెరుగు తున్నాయన్నారు.మొబైల్ లో .మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేశామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని, అలాంటి అరెస్టులు ఏమి ఉండవని, ఆ విధమైన కాల్స్ వస్తే వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగేయువతను ఉద్దేశించి చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. బహిరంగంగా మద్యం సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చోని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాల బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి ఐ గోపాలకృష్ణ తో పాటు మహిళా పోలీస్ స్టేషన్ సి ఐ కన్నప రాజు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చింతూరు మండల తెలుగుదేశం పార్టీ మండల స్థాయి సమావేశం విజయవంతం



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు మండల పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ కమిటీల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, ఉపాధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బి యల్ ఏ లు, కే యస్ యస్ సభ్యులు, మహిళా కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇటీవల మండలంలోని అన్ని యూనిట్లలో నిర్వహించిన సమావేశాల ద్వారా గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ పథకాల అమలులో ఉన్న ఇబ్బందులు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సాగునీరు, గృహాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై యూనిట్ ఇంచార్జులు తమ గ్రామాల తరఫున వినతిపత్రాలను మండల అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్ కు సమర్పించారు. అనంతరం ప్రతి గ్రామం నుంచి అందిన వినతిపత్రాలను సమావేశంలో సవివరంగా పరిశీలించి, ఒక్కో సమస్యపై చర్చించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు . అలాగే ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అందేలా పార్టీ నాయకులు గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు, ప్రతి కార్యకర్త సభ్యత్వ కార్డును వినియోగంలో ఉంచాలని, బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించారు. చివరిగా సమావేశాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, వివిధ కమిటీల సభ్యులు, యూనిట్ ఇంచార్జులు, మహిళా కార్యకర్తలు మరియు కార్యకర్తలందరికీ మండల అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఇంద్రకీలాద్రిపై శాస్త్రోక్తంగా ప్రారంభమైన 'ఆషాఢ సారె' ఉత్సవాలు

వైభవంగా వైదిక సిబ్బంది తొలి సారె సమర్పణ



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ వారికి పరమ పవిత్రమైన ఆషాఢ మాస ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో బుధవారం ప్రారంభమయ్యాయి. ఆషాఢ మాస సారె సమర్పణ మహోత్సవంలో భాగంగా ఉదయం దేవస్థానం వైదిక సిబ్బంది, స్థానాచార్య, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి తొలి సారెను అత్యంత వైభవంగా సమర్పించారు.సనాతన ధర్మంలో ఆషాఢ మాస సారె సమర్పణకు ఎంతో విశిష్టమైన స్థానం ఉంది. శ్రీ కనకదుర్గమ్మను తమ ఇంటి ఆడపడుచుగా భావించి, ఆషాఢ మాసంలో పసుపు, కుంకుమ, గాజులు, చీర, సారె సంభారాలను భక్తితో సమర్పించడం హైందవ సంప్రదాయం. దేవదేవుడైన మల్లేశ్వరస్వామి అర్ధాంగి అయిన జగన్మాతకు భక్తులు, వైదిక సిబ్బంది సమర్పించే ఈ సారె, లోకకల్యాణాన్ని, సకల శుభాలను చేకూరుస్తుందని భక్తుల నమ్మకం. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ ప్రతి ఏటా వైదిక సిబ్బంది సమర్పించే తొలి సారెతో ఈ ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయం ఘాట్ రోడ్ లోని 'ఓం మలుపు' నుండి వైదిక సిబ్బంది తమ కుటుంబసభ్యులతో కలిసి సారె సంభారాలను నెత్తిన పెట్టుకుని మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాలు, వేద పండితుల మంత్రోచారణల నడుమ అత్యంత శోభాయమానంగా ఆలయానికి విచ్చేశారు. ప్రధాన ఆలయ చిన్న రాజగోపురం వద్దకు చేరుకున్న వైదిక బృందానికి ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్, దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు ఘనస్వాగతం పలికి, మర్యాదలతో అమ్మవారి ఆలయంలోనికి తోడ్కొని వెళ్లారు.శ్రీ అమ్మవారి మూలవిరాట్ దర్శనం అనంతరం, మహామండపం 6వ అంతస్తులో ప్రతిష్టించిన ఉత్సవమూర్తి అమ్మవారి ముందు వైదిక సిబ్బంది తెచ్చిన సారె సంభారాలను సమర్పించారు. ఈ సందర్భంగా అర్చక బృందం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సారె సమర్పించిన వైదిక సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో వేదఆశీర్వాదాలు అందించి, అమ్మవారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ?ఈ మహత్తర కార్యక్రమంలో దేవస్థాన స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్, కోట ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు బి. శంకర శాండిల్య, కోట రవికుమార్, ఇతర అర్చకులు, వైదిక సిబ్బంది, పాఠశాల విద్యార్థులు,భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ కనకదుర్గమ్మ వారికి వెండి గిన్నె విరాళంగా అందజేత

: విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):-శ్రీ కనకదుర్గమ్మ వారికి బుధవారం హైదరాబాద్ కు చెందిన సత్యనారాయణ, సతీమణి భారతి తో కలిసి కుమారుడు జీ వెంకట అజయ్ పేరున లక్ష రూపాయల విలువైన 374 గ్రాములు బరువు గల వెండి గిన్నెను కానుకగా ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి, వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## ఆషాఢ సారె మొదటి రోజు శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో మహిళల రద్దీ

ఆషాఢ సారె సమర్పణకు తెలుగు

రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయానికి బుధవారం సాయంత్రం 4 గంటల వరకు 23 సారె బృందాలు -9623 మంది భక్తులు వచ్చారు.ఉదయం 6.30 గంటలకు శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయం నుండి ఉత్సవ మూర్తిని మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలు నడుమ అర్చక బృందం మహా మండపం 6వ అంతస్తుకు తీసుకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదిక పై ప్రతిష్టించారు.అనూహ్యంగా పెరిగిన సారె భక్తుల రద్దీ తో దర్శనం భవానీ అనుగ్రహ దర్శన్ క్యూ లైన్ (100/- దర్శనం లైన్ ) మొత్తం సారె భక్తులకు ఉచిత దర్శనంగా కేటాయించిన ఈవో శీనానాయక్.ఆషాఢ మాసమంతా సారె తీసుకు వచ్చే భక్తులకు భవానీ అనుగ్రహ దర్శన్ క్యూ లైన్ (100/- దర్శనం లైన్ ) లో ఉచితంగా అమ్మవారి దర్శనం ఏర్పాటు చేస్తామని తెలిపారు.2017 లో మొదటిసారి శ్రీ కనకదుర్గమ్మ కు సారె సమర్పణ కార్యక్రమం ప్రారంభించిన అప్పటి ఈవో, ఐ ఏ యస్ అధికారి శ్రీమతి ఎ.సూర్యకుమారి అని తెలిపారు.సారె సమర్పణకు ప్రతీ యేటా భక్తుల సంఖ్య పెరుగుతూ ప్రస్తుతం మరో భవాని దీక్షలను తలపిస్తూ భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలావేల్పు గా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.ఇదే సమయంలో తెలంగాణలో బోనాలు సమర్పణ జరుగుతుండటంతో తెలంగాణ నుండి విజయవాడ వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు.భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లలో మంచినీరు సరఫరా, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన దేవస్థాన యంత్రాంగం, భక్తుల రద్దీ, ఎండ తీవ్రతను గమనించి మజ్జిగ పంపిణీకి ఈవో శీనానాయక్ ఆదేశాలు జారీ చేసారు. భక్తుల రద్దీ నియంత్రణ కు సీసీ కెమెరాల్లో చూసి వైర్ లెస్ సెట్ లు ద్వారా సిబ్బంది కి సూచనలు చేస్తూ ఎక్కడికక్కడ రద్దీని నియంత్రించాలని అన్నారు.ఆషాఢ మాసమంతా ఉచిత ప్రసాదం, అన్న ప్రసాదం కంటిన్యూ గా ఉదయం నుండి సాయంత్రం వరకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులరద్దీ కి తగ్గట్లు పారిశుధ్య, రవాణా ఏర్పాట్లు.బస్సుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని,మొదటి సారిగా ఆషాఢ సారె సమర్పించే భక్తబృందాల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.సారె బృందాలకు శ్రీ కనకదుర్గ నగర్ నుండి కొండమీదకు క్యూ లైన్ ఏర్పాటు చేశారు.దేవస్థానం ఏర్పాటు చేస్తున్న ఉచిత సదుపాయాలైన దర్శనం, మహా మండపం 6 వ అంతస్తులో ఆశీర్వచనం, ప్రసాదం, అన్నప్రసాదం వినియోగించుకుని భక్తితో, క్రమశిక్షణ తో భక్తులు వెళ్ళాలని ఈవో తెలిపారు.

## జలవనరుల దార్శనికుడు కేఎల్ రావు.

## ఘనంగా కెఎల్ రావు 129వ జయంతి.



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):-భారత జలవనరుల రంగానికి విశిష్ట సేవలు అందించిన మహోన్నత ఇంజనీర్, డాక్టర్ కేఎల్ రావు 129వ జయంతిని ఇబ్రహీంపట్నం ఫెర్రీ సమీపంలోని పవిత్ర కృష్ణ--గోదావరి సంగమం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణ--గోదావరి నదుల కలయిక ప్రాంతంలో నిర్వహించిన జలహారతి కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేఎల్ రావు జయంతి ఉత్సవాల్లో పాల్గొని, ఆయన జీవిత విశేషాలు, జలవనరుల రంగానికి చేసిన సేవలను ప్రతిబింబించే ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు డాక్టర్ కేఎల్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి, ముఖ్యంగా సాగునీటి రంగానికి కేఎల్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నదుల అనుసంధానం ద్వారా దేశ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఆయన దూరదృష్టి నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ప్రజాప్రతినిధులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించిన సీఎం, కేఎల్ రావు రూపొందించిన జలవనరుల ప్రాజెక్టులు, నదుల అనుసంధానానికి సంబంధించిన ప్రణాళికలు, ఆయన ప్రజాసేవను వివరిస్తున్న చిత్రాలను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనలోని విశేషాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జలహారతి కార్యక్రమంతో పాటు కేఎల్ రావు జయంతి వేడుకలను ఒకే వేదికపై నిర్వహించడం ద్వారా జల సంరక్షణ, నదుల అనుసంధానం, సాగునీటి ప్రాధాన్యతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

# జిల్లాలో ద్వితీయ స్థానం

డివిజన్లో మొదటి స్థానం సాధించిన చింతూరు మండలం --- 100 శాతం ఈ ఏ యఫ్ డిజిటైజేషన్ పూర్తి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన మండల సిబ్బంది -- సమిష్టి కృషి, ప్రజల సహకారంతో ఘన విజయం తహశీల్దార్ మండల ఎన్నికల అధికారి గుబ్బల అర్జున్ రావు



చింతూరు, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్,) కార్య క్రమంలో చింతూరు మండలం విజయాన్ని నమోదు చేసుకుంది. మండల వ్యాప్తంగా చేపట్టిన 100 శాతం ఈఎఫ్ (ఎన్యూ మరేషన్ రేషన్ ఫామ్స్) డిజిటైజేషన్ ప్రక్రియను విజ యవంతంగా పూర్తిచేసి, జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం, డివిజన్ స్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు మండల తహశీల్దార్, మండల ఎన్నికల అధికారి గుబ్బల అర్జున్ రావు( ఏ ఈ ఆర్ వో ) తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన లక్ష్యాల ను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయడానికి మండలంలోని రెవెన్యూ, ఎన్నికల విభాగాల అధికారులు, సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు సమన్వయంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతి దశలోనూ పారదర్శకత, ఖచ్చితత్వం, సమయపాలనపాటించడంతోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేసిన బీఎల్ ఓలు మండల పరిధిలోని 40 నుంది బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను పరిశీలించి నమోదు చేశారని తెలిపారు. మండలంలో 30 వేల 777 ఓటర్లు ఉన్నారని ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.( 2002 ఓటరు జాబితా)డోర్ టు డోర్ సర్వేలో 2837 మంది ఓటర్లు చనిపోయారని, 967 మంది ఓటర్లు బదిలీ అయిపోయారని, డబుల్ ఎంట్రీ 531మంది అని, గైర్హాజరైనవారు 173 మంది ఓటర్స్ ఉన్నారని పేర్కొన్నారు. తొలుత ఎన్నికల సంఘం ఈనెల 14వ తేదీ వరకు గడువు ఇచ్చిందని ఆ గడువులోనే తమ పూర్తి చేసామని పేర్కొన్నారు. అనంతరం గడువు 24 వరకు పొడిగించడం వల్ల ఇంకా రి వెరిఫికేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు. జాబితా మరింత పటిష్టంగా, తప్పులులేకుండా రూపొందించేందుకు వారు అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా ప్రతి దరఖాస్తును డిజిటల్ రూపంలో నమోదు చేయడం ద్వారా ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమా ణాలను పూర్తిస్థాయిలో అమలు చేయగలిగామని వివరించారు. ఈ కృషి ఫలితంగానే జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని, డివిజన్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని పేర్కొన్నారు.

### - సిబ్బంది సమిష్టి కృషికే ఈ గౌరవం

ఈ విజయానికి రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది అందరి కృషి కారణమని తహశీల్దార్ అర్జున్ రావు తెలిపారు. ముఖ్యంగా, శ్రీనివాస్, విగ్నేష్, మల్లు దొర, సునీత సమర్థవంతమైన పర్యవేక్షణలో డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా సాగిందని చెప్పారు. ప్రతి దశలోనూ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం, సమస్యలను వెంటనే పరిష్కరించడం, నిరంతర పర్యవేక్షణ నిర్వహించడం వల్లే ఈ ఫలితం సాధ్యమైందన్నారు. అందన్నారు. ప్రజల సహకారం కూడా కీలకం.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో మండల ప్రజల సహకారం కూడా ఎంతో కీలకమని అర్జున్ రావు పేర్కొన్నారు. అధికారులు ఇంటింటికి వెళ్లినప్పుడు ఓటర్ల వివరాలను అందించి, అవసరమైన పత్రాలను సమర్పించి సహకరించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, జడ్. పి. టీ సి, ఎు,యం. పి. పి.లు, యం పి టీ సి లు ఓటర్ల జాబితా సవరణకు, ఎటువంటి సలహాలు సంప్రదింపులు ఉంటే తెలపాలని, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తమవంతు సహకారం అందించాలని కోరారు .అందరికీ ప్రత్యేక అభినందనలు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం, డివిజన్లో మొదటి స్థానం సాధించడం మండలానికి గర్వకారణమని తహశీల్దార్ గుబ్బల అర్జున్ రావు పేర్కొన్నారు , ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, 40 మంది బీఎల్ఎలు, ఎన్నికల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మండల ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఎన్నికల నిర్వహణలో ఆదర్శంగా నిలుస్తుందని అశాభావం వ్యక్తం చేశారు.

## గోదావరి కృష్ణా నదుల అనుసంధానకర్త. వర్షాలు లేని సమయంలో కూడా కృష్ణ డెల్టాకు నీళ్ల అందించిన విజనరీ లీడర్ సీ.యం చంద్రబాబు



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):- ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం ప్రాంతంలోని కృష్ణ గోదావరి పవిత్ర సంగమం వద్ద కృష్ణా నదికి వైభవంగా జలహారతి సీఎం చంద్రబాబు ఇచ్చారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి రామానాయుడు మంత్రి అనగాని సత్యప్రసాద్ మంత్రి సత్య కుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ( తాతయ్య), జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, సీనియర్ ఐఏఎస్ శశిభూషణ్ కుమార్, టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, మాజీ మంత్రి దేవినేని ఉమ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు కృష్ణమ్మ చెంతకు చేరి కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేయడానికి కూటమి సర్కార్ కృషి చేసింది అని అన్నారు. వర్షాలు లేని సమయంలో కూడా కృష్ణ డెల్టా కు నీళ్ళు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని తెలిపారు.1300 కోట్లతో 11 నెలల సమయంలో 13 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన విజనరీ లీడర్ చంద్రబాబు అని అన్నారు. శ్రీశైలం నాగార్జునసాగర్ లకు నీటి ప్రవాహం తగ్గినప్పటికీ పట్టిసీమ ద్వారా వస్తున్న గోదావరి జలాలు డెల్టా రైతులకు అండగా నిలిచేలా కృషిచేసిన మహానుభావుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఏదైనా బ్రాండ్ ఉంది అంటే అది సిబిఎన్ బ్రాండ్ అని ఎంపీ అన్నారు. చంద్రబాబు చేతుల మీదగానే గతంలో పులిచింతల ఇప్పుడు పట్టిసీమ రాబోయే రోజుల్లో చింతలపూడి కూడా ప్రారంభమవుతుందని ధీమా వ్యక్తం చేశారు కృష్ణా జలాలు సద్వినియోగం చేసుకునే అవకాశం చంద్రబాబు వల్లనే సాధ్యపడిందని తెలిపారు కృష్ణ గోదావరి జలాలు సద్వినియోగం చేసుకున్న ఏకైక వ్యక్తి సీఎం చంద్రబాబెనని అన్నారు. గోదావరి కృష్ణ కలిపిన వ్యక్తి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబె అని తెలిపారు. మావిగన్ అని ముసలి కన్నీరు కార్చే వారికి ప్రజల గతంలోనే తగిన బుద్ధి చెప్పిన ఇప్పటికీ అదే విధానంలో వెళ్తున్నారని ప్రజలు మళ్ళీ బల్లగుద్ది చెప్తున్నది ఒకే ఒక్క అంశం అమరావతి ఈ రాష్ట్రానికి ఏకైక రాజధాని అని అది జీర్ణించుకోలేక మావిగన్ అంటూ ఏదేదో మతిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.నందిగామ జగ్గయ్యపేట ప్రాంతం నుంచి చిలకలూరిపేట వరకు అంత రాజధాని ప్రాంతమేనని ఆయన అన్నారు ఈ రాజధాని ప్రాంతంలో ఉన్న మా బిడ్డలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయి అంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, చొరవ మాత్రమేనని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసే ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులుగా మారి ఎంతో కొంత తోడ్పాటును అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ముసలి కన్నీరు కార్చే వారి మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు.

## వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకం వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):-వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్, వేముల శ్యామలాదేవి రోడ్, ఏలూరు రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్, నూజివీడు రోడ్, అజిత్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల సేకరణ, రహదారుల పరిశుభ్రత, వ్యర్థాల తరలింపు పరిశీలించారు.అనంతరం అజిత్ సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను సందర్శించి వివిధ ప్రాంతాల నుంచి సేకరించి తీసుకొచ్చిన వ్యర్థాల వేరు చేసే ప్రక్రియ, తరలింపు విధానం, పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడంతో పాటు వాటిని సకాలంలో జిందల్ కు తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సహకారం లేకుండా ఘన వ్యర్థాల నిర్వహణలో ఆశించిన ఫలితాలు సాధించడం సాధ్యం కాదని కమిషనర్ పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026 ప్రకారం ప్రతి ఇంటి వద్దనే వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసి అందించాలని సూచించారు. తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, గృహ ప్రమాదకర వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా నిర్దేశించిన చెత్తబుట్టల్లో వేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి చెత్తబుట్టలో ఏ రకమైన వ్యర్థాలు వేయాలో ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించే బాధ్యత సానిటరీ ఇన్‌స్పెక్టర్లదేనని పేర్కొంటూ, ప్రతి వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించాలని, అవసరమైన చోట సమాచార బోర్డులు, స్టిక్కర్లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.వ్యర్థాలను శాస్త్రీయంగా వేరు చేయడం ద్వారా వాటి నుంచి పునర్వినియోగానికి అనువైన పదార్థాలను తిరిగి వినియోగించుకోవచ్చని, సేంద్రియ వ్యర్థాల నుంచి కంపోస్ట్, ఇతర ఉపయోగకర ఉత్పత్తులను తయారు చేసే ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎక్సెల్ ప్లాంట్‌లో వ్యర్థాల నుంచి సంపద సృష్టించే కార్యక్రమాలను ప్రతిరోజూ అధికారులు పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలంటే ప్రజలు, పారిశుధ్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. అయోధ్య నగర్ అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రాగునీటి వాడకనీటి సరఫరాల ఎటువంటి అంతరాయం ఉండరాదని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఆహారంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

## చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సేవలు అభినందనీయం వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్‌గా డాక్టర్ కె. అర్జునరావు అందించిన సేవలు ప్రశంసనీయమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సాధారణ బదిలీలలో భాగంగా సివిల్ సర్జన్ డాక్టర్ కె. అర్జునరావు ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో జాయింట్ డైరెక్టర్ (కమ్యూనికేబుల్ డీజీసెస్ కంట్రోల్ ప్రోగ్రాము )గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో ఆయనను శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ, విజయవాడ నగరపాలక సంస్థలో ప్రజారోగ్య విభాగం నగర పరిపాలనకు వెన్నెముక వంటిదని, ఆ శాఖకు అధిపతిగా డాక్టర్ అర్జునరావు సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించారని అన్నారు. నగర పారిశుధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు, ప్రజారోగ్య సేవల మెరుగుదల, ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఆయన చిత్తశుద్ధితో పనిచేసి విశేష ఫలితాలు సాధించారని కొనియాడారు.

## నిరంతరాయంగా బుడమేరు కాలువ ప్రక్షాళన



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు బుడమేరు కాలువ ప్రక్షాళన కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ శ్రీ సూర్యకుమార్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంబాపురం ప్రాంతంలో లాంగ్ ఆర్మ్ సహాయంతో కాలువలో పేరుకుపోయిన పూడిక, గుర్రపుడెక్కులు, కలుపు మొక్కలు, తేలియాడే వ్యర్థాలను తొలగించే పనులను చేపడుతున్నారు. అలాగే ప్రతిరోజూ బోట్ల సహాయంతో కాలువలో తేలియాడే చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర అవాంఛనీయ పదార్థాలను తొలగిస్తూ నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారని బయాలజీ అన్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువలో నీటి ప్రవాహాన్ని మెరుగుపరచడం, వరద ముప్పును తగ్గించడం లక్ష్యంగా ఈ పనులను నిరంతర పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా కాలువల్లో చెత్త వేయకుండా నగర పరిశుభ్రతకు సహకరించాలని బయాలజిస్ట్ సూర్య కుమార్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## కలెక్టర్ హామీ... జర్నలిస్టుల ఆమరణ దీక్ష విరమణ....




అనంతపురం బ్యూరో జూలై 15 నేటి శుభోదయ: అనంతపురం ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరపాలని నాలుగవ రోజు జర్నలిస్టులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కు రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణతో పాటు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ స్పందించారు. తక్షణం ఎన్నికలు జరిపేలా తగిన చర్యలు తీసుకోవాలని ఐ అండ్ పి ఆర్ ఏడి బాల కొండయ్యకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం ఎన్నికలు నిర్వహిస్తామని దీక్షలో కూర్చున్న జర్నలిస్టులకు ఏడి హామీ ఇవ్వడంతో దీక్షను తాత్కాలికంగా విరమించుకున్నారు. ఈనెలాఖరులోగా హామీ నెరవేరని పక్షంలో మళ్లీ ఆమరణ నిరాహార దీక్షలకు పోతామని సీనియర్ జర్నలిస్ట్ చెరుకూరి రామాంజనేయులు, రవి, రామ్మూర్తి, త్యాగరాజు, క్రైమ్ రిపోర్టర్ రమేష్, కుమార్, భాస్కర్, హరికృష్ణ , కుల్లాయప్పలు స్పష్టం చేశారు. ఈ దీక్షలకు పలువురు సీనియర్ జర్నలిస్టులు కుల, ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు.

# ప్రభుత్వం దృష్టికి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు

### ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ నాయకులతో ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):-ఆర్టీసీ ఉద్యోగులు తెలియజేసిన సమస్యలను తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆర్టీసీ ఉద్యోగులు జేఏసీ నాయకులతో చెప్పారు.బుధవారం ఉదయం తూర్పులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏపీ పీటీడీ(ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందచేశారు. ఆర్టీసీలో ప్రభుత్వం నూతనంగా కొనుగోలు చేయనున్న ఎలక్ట్రీకల్ బస్సుల్లో కూడా ప్రభుత్వం నియమించిన డ్రైవర్లు, కండక్టర్లనే విధులు నిర్వహించేలా చూడాలని ఆర్టీసీ యూనియన్ నాయకులు కోరారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువుగా ఉంటుందని అందువల్ల ఎలక్ట్రీకల్ బస్సులతో పాటుగా పల్లెవెలుగు వంటి సాధారణ బస్సులను కూడా కొనసాగించాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆర్టీసీ జేఏసీ నాయకులు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఆర్టీసీ జేఏసీ నాయకులు హామీ ఇచ్చారు. ఆర్టీసీ జేఏసీ నాయకులు చనుమోలు రామకృష్ణ, వైఎస్.రావు, జీఎం.రావు, ఎస్.ప్రభాకరరావు, డీవీ.రావుతో పాటుగా ఆర్టీసీ డిపో సెక్రటరీలు ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఉన్నారు.

## పచ్చదన పరిరక్షణే భవిష్యత్ తరాలకు మన బాధ్యత...

### ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి -ఎమ్మెల్యే బోడే ప్రసాద్




పెనమలూరు, జులై 15 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కానూరు బిల్డర్స్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ ఏడాది వాతావరణంలో వస్తున్న అసాధారణ మార్పులను మనమందరం చూస్తున్నామని, తీవ్రమైన ఎండలు,మారుతున్న ఋతు పరిస్థితులు ప్రకృతికి మనం చేసిన నష్టానికి సంకేతాలని పేర్కొన్నారు,చలికాలం, వేసవికాలం,వర్షాకాలం సహజ సమతుల్యతతో కొనసాగాలంటే అడవుల విస్తీర్ణం,పచ్చదనం పెరగడం ఎంతో అవసరమని అన్నారు.ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించగలమని,ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్,జనసేన నాయకులు రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ తుమ్మల రామ కుమార్, దోనేపూడి రవి కిరణ్, షేక్ ఇమామ్, అంగిరేకుల మురళి, కూటమి నాయకులు,క్రెడై సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత షెడ్యూల్ కులాలకు అన్యాయం చేయకండి

### సుప్రీం కోర్ట్ తీర్పునుగౌరవించాలన్న ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి విష్ణువు



మార్కాపురం, నేటి శుభోదయ ::: షెడ్యూల్డ్ కులాలకు దక్కాల్సిన రిజర్వేషన్లను దళిత క్రైస్తవుల పేరుతో అడ్డుకుంటూ దళితులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ నాయకుడు తాళ్లూరు విష్ణువు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కాపురంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం నందు బుధవారం నిర్వహించిన జిల్లా ఎస్సీ, ఎస్టీల అర్చకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకి తూట్లు పొడిచేలా కొంతమంది విదేశీ మతాలకు కొమ్ము కాస్తూ భారత రాజ్యాంగాన్ని అగౌరపరుస్తున్నారని మండిపడ్డారు. మతం మారిన కులం మారదని కొంతమంది వితండవాదం చేయడం సరికాదన్నారు. మతం మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవనే సుప్రీం కోర్ట్ తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని, భారతీయ ఎస్సీ ఎస్టీలు తమ హక్కుల రక్షణ కోసం గట్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సీ కులాలకు చెందిన మూల పురుషులు సంత్ రవిదాస్, ముమ్మిడివరం బాలయోగి జీవిత చరిత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ మరియు మత్స్యకార అర్చకుల తో పాటు సమరసత సేవా ఫౌండేషన్ ప్రాంత సహ సంయోజక్ ముద్దు సాయిరాం, అరవింద్, జోనల్ ధర్మ ప్రచారక్ వెంగళ్రెడ్డి, విభాగ్ మహిళా కన్వీనర్ ఏనుగుల పద్మావతి, మాధవి,జిల్లా కార్యకర్తలు పానుగంటి శ్రీనివాస్, అవిసినేని రమణయ్య,ఖండ ధర్మ ప్రచారకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాటయోధుడు ముద్రగడ పద్మనాభం..

### ముద్రగడ నిబద్దత, పోరాటం స్ఫూర్తిదాయకం

### వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి .ముద్రగడ పద్మనాభం మృతికి పార్టీ కార్యాలయంలో సంతాపం తెలిపిన వైయస్సార్ సీపీ శ్రేణులు



అనంతపురం, జులై 15 :కాపు ఉద్యమ నేత, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓ మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభం గారి మృతికి సంతాపంగా అనంతపురము లోని హెచ్ ఎల్ సీ కాలనీ లో ఉన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ లు పార్టీ శ్రేణులతో కలసి పద్మనాభం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షింస్తూ కాసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముద్రగడ పద్మనాభం గారి నిబద్ధత, ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ముద్రగడ ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా పని చేసి ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసారన్నారు. ఆయన చూపిన నిబద్ధత, ఉద్యమ స్ఫూర్తి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. వెనుకబడిన వర్గాల కోసం, కాపుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసాడని గుర్తు చేశారు. ప్రభుత్వాలు అతన్ని అణచివేయాలని చూసిన వెనుకడుగు వేయకుండా ధైర్యంగా నిలబడిన వ్యక్తి ముద్రగడ పద్మనాభం అని కొనియాడారు. ముద్రగడ మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి,మరీ ముఖ్యంగా కాపు సామాజిక వర్గానికి తీరనిలోటు అని, ఆయన ఆశయాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం, వినుకొండ యువతి దుర్మరణం

న్యూజెర్సీ, వినుకొండ, నేటి శుభోదయ ::: అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామానికి చెందిన మక్కెన ప్రసన్న (27) మృతి చెందారు. రైతు కుటుంబానికి చెందిన మక్కెన వెంకటేశ్వర్లు, గోవిందమ్మ దంపతులకు ముగ్గురు సంతానంలో ప్రసన్న ఒకరు. ఉన్నత విద్య, ఉపాధి కోసం అమెరికాకు వెళ్లిన ఆమె రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం కుటుంబంతో పాటు స్వగ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ప్రసన్న తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆమె భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవలి కాలంలో అమెరికాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన యువత రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

## ప్రత్యేక విస్తృత సవరణ గడువు పొడిగింపును పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి....!

### - ఓటరు జాబితా ఎలాంటి తప్పిదాలు లేకుండా రూపొందించాలి..

### - జిల్లా పరిధిలో 99.75 శాతం డిజిటలైజేషన్ పూర్తి..!!

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి..




రాజమహేంద్రవరం, కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);జిల్లాలో ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్.ఐ. ఆర్.) కార్యక్రమానికి సంబంధించి భారత ఎన్నికల సంఘం సవరించినజూలై 24 వరకు కాలపరిమితి నీ పెంచుతూ షెడ్యూల్‌ను విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళ వారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన కార్యక్రమాన్ని జూలై 24, 2026 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునఃఅమరికను జూలై 24 నాటికి పూర్తి చేయాలని, ముసాయిదా ఓటరు జాబితాను జూలై 31న ప్రచురిస్తామని తెలిపారు.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించబడతాయని, వాటి పరిష్కారం సెప్టెంబర్ 28 నాటికి పూర్తి చేసి, అక్టోబర్ 3, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కీర్తి చేకూరి తెలిపారు.ఎన్నికల సంఘం కల్పించిన అదనపు గడువును అధికారులు, బీఎల్‌వోలు సమర్థవంతంగా వినియోగించుకుని తూర్పు గోదావరి జిల్లాలో ఎటువంటి తప్పిదాలు లేని, పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సవరించిన షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు కూడా లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక విస్తృత సవరణ కార్యక్రమంలో జిల్లా పురోగతి సంతృప్తికరంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 18,46,723 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలు 100 శాతం పంపిణీ పూర్తికాగా, 16,74,681 ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటైజ్ చేయడం ద్వారా 90.68 శాతం, ఇప్పటికే ఉన్న ూాణణ డేటాతో కలిపి మొత్తం 99.75 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసి జిల్లాలో తప్పులేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సమర్ధవంతమైన సంభాషణ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది

### -డాక్టర్ రామవరప్రసాద్



విజయవాడ, జులై 15 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ) తరగతి గదిలోనే జట్టుగా పనిచేసే నైపుణ్యం, సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, సమర్ధవంతమైన సంభాషణ ఆత్మవశ్వాసా పెంపొందిస్తుంది అని డాక్టర్ రామవరప్రసాద్ అన్నారు. బుధవారం శ్రీదుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో గణిత శాస్త్ర విభాగం లో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ విజయవంతమైన కెరీర్కు అవసరమైన . లక్షణాలు అలవడతాయని అన్నారు.ప్రిన్సిపాల్, గణిత విభాగాధిపతి డాక్టర్ పి .వి . దుర్గావతి మాట్లాడుతూ ప్రాజెక్ట్ వర్క్ అంటే పరిశీలించడం, ప్రశ్నించడం, విశ్లేషించడం మరియు కొత్త జ్ఞానాన్ని కనుగొనే ప్రక్రియ అని పరిశోధనా నైపుణ్యాలు విద్యార్థులలో పెంపొందించడమే కాకుండా, వాస్తవ జీవిత సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తాయని అన్నారు.కార్యక్రమం లో కిరణ్మయి, భాను, జాహ్నవి దేవి , తబిత, పుష్ప,విద్యార్థినులు పాల్గొన్నారు.

## నివాసలకు దూరంగా జమాయిల్ పంటలు సాగు చేయాలి

### ఐటిడిఏ పీవోకు చుటూరు గ్రామస్తుల వినతి



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:వాణిజ్య పంటయిన జమాయిల్‌ను ఇళ్లకు, తాగునీటి బోర్లకు కనీసం 200 మీటర్ల దూరంలో మాత్రమే సాగు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ చుట్టూరు గ్రామస్తులు బుధవారం చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ, ఇళ్లకు సమీపంలో జమాయిల్ పంటలు సాగు చేయడం వల్ల భూగర్భ జలాల వినియోగం పెరిగి తాగునీటి బోర్లలో నీటి కొరత ఏర్పడుతోందని తెలిపారు.దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల ఇకపై ఇళ్లకు, తాగునీటి బోర్లకు సమీపంలో కొత్తగా జమాయిల్ పంటలు సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలని, ఇతర పంటల సాగుపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. జమాయిల్ పంటలను ఇళ్లకు, తాగునీటి బోర్లకు కనీసం 200 మీటర్ల దూరంలోనే సాగు చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని గ్రామస్తులు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కోరారు.

## ఈనెల 17న కేసరపల్లిలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం




గన్నవరం, జులై 15 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేపట్టిన మరో ప్రాజెక్టు రేపు ప్రారంభం కానుంది. యార్లగడ్డ చొరవతో పి4 కార్యక్రమంలో భాగంగా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో హెచ్సీఎల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఈనెల 17న (రేపు) ప్రారంభం కానుంది. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గంలోని యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గన్నవరంలోని హెచ్సిఎల్ ఫౌండేషన్ ను సంప్రదించి సంస్థ సి ఎస్ ఆర్ నిధులతో గన్నవరంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు స్పందించిన హెచ్ సి ఎల్ యాజమాన్యం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. కేసరపల్లి గ్రామంలోని సచివాలయంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇక్కడ శిక్షణ కు అవసరమైన కంప్యూటర్లు ఏర్పాటు చేయటంతోపాటు సెంటర్ నిర్వహణ కు హెచ్ సి ఎల్ సంస్థ సంవత్సరానికి సుమారు కోటి రూపాయలు వెచ్చిస్తుంది. ఈ కేంద్రంలో ఈ.ఎస్.ఎస్.సి.ఐ సంస్థ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పించనుంది. ఈ కేంద్రంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రీకల్ డిప్లొమా, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యనభ్యసించిన గ్రాడ్యుయేట్లకు ఈ సంస్థలో 90రోజులపాటు వి.ఎల్.ఎస్.ఐ డిజైన్ ఇంజినీర్, కంప్యూటర్ సైన్స్ లో శిక్షణనిస్తారు. ఎలక్ట్రానిక్, కంప్యూటర్ డిప్లొమా చేసిన విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్తోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్లో 90 రోజుల శిక్షణ ఉంటుంది. 10 వ తరగతి, ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు మల్టీ స్కిల్ టెక్నీషియన్ కోర్సులో 90 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వటంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఒక్కో బ్యాచ్ కి 30 మంది విద్యార్థులకు శిక్షణను ఇస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 17 వ తేదీ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ బాలాజీ ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తారని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మహిళల భద్రత పై అవగాహనా ర్యాలీ

### మహిళల భద్రత మనందరి బాధ్యత ఏ ఎస్పీ బొడ్డు హేమంత్



చింతూరు డివిజన్ నేటి శుభోదయ: మహిళల భద్రత మనందరి బాధ్యత అని చింతూరు ఏ యస్ పి హేమంత్ పేర్కొన్నారు. చింతూరులో బుధవారం మహిళల భద్రతపై స్థానికులు చే ర్యాలీ నిర్వహించారు.మహిళలపై జరుగుతున్న మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, మొబైల్లో వచ్చే మెసేజ్ మోసాల పట్ల, అప్రమత్తంగా ఉండాలని ఎ యస్ పి పేర్కొన్నారు. మహిళల భద్రత గూర్చి అవగాహన సదస్సును చింతూరు గ్రామం లోని వారాంతపు సంతలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .మొబైల్ వాడకం పెరిగిన ప్రతి మోసాలు పెరుగుతున్నాయని మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహిళలను, విద్యార్థినులను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే 112 నెంబర్ కు కాల్ చేయాలన్నారు. మహిళల భద్రత గూర్చి మాట్లాడుతూ కొంతమంది మోసగాళ్లు మొబైల్ ద్వారా మహిళలను ట్రాప్ చేసి మోసగిస్తారని మొబైల్ తో అప్రమత్తంగా ఉండాలని అలాంటివారు ఎవరైనా మహిళలను అల్లరి పెడితే తమ దృష్టికి తేవాలన్నారు. విద్యార్థినులు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. .మొబైల్ వాడకం పెరుగడం వల్ల మోసాలు కూడా అంతే స్థాయి లో పెరుగు తున్నాయన్నారు.మొబైల్ లో .మొబైల్ లో డిజిటల్ అరెస్ట్ చేశామని మొబైల్ వాడకం దారులకు అక్రమ కాల్స్ వస్తుంటాయని, అలాంటి అరెస్టులు ఏమి ఉండవని, ఆ విధమైన కాల్స్ వస్తే వెంటనే తమకు తెలపాలని కోరారు. అలాగేయువతను ఉద్దేశించి చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. బహిరంగంగా మద్యం సేవించడం కూడా నేరమేనన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచి బహిరంగంగా మద్యం సేవించే వారిని కనుగొని కేసులు పెడతామని, వదిలిపెట్టేది లేదని, అలాగే అతివేగంగా వాహనాలు నడపటం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు కూర్చోని ప్రయాణించటం నేరం అన్నారు. వాహన యజమానులు తమ మైనర్ బాల బాలికలకు వాహనాలు నడపటానికి ఇవ్వకూడదని, అలా ఇవ్వడం నేరమని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు పెడతామని పేర్కొన్నారు .గంజాయి సేవించడం, అక్రమ రవాణా చేయటం, అక్రమ రవాణా చేసే వారికి సహకరించటం నేరమేనని, జైలు జీవితం గడపాల్సి వస్తుందని, గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ఆస్తులు ఎవరికన్నా ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పేర్కొన్నారు.. అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు తమ గ్రామాలకు వస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.అలాగే రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని యువత, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి ఐ గోపాలకృష్ణ తో పాటు మహిళా పోలీస్ స్టేషన్ సి ఐ కన్నప రాజు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం

### వేదపాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు, మందులు అందజేత



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):-శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం వేదపాఠశాలను ఈవో వికె శీనానాయక్ బుధవారం సందర్శించారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, భోదన తీరును పరిశీలించారు.వేదపాఠశాల ప్రాంగణంలో దేవతా వృక్షాలు ఎదగటానికి గానూ బిల్వం, మారేడు, నేరేడు వంటి మొక్కలు నాటారు.ఈవో ఆదేశాల ప్రకారం విద్యార్థుల ఆరోగ్యస్థితి తెలుసుకోవడానికి దేవస్థానం వైద్యబృందం వేదపాఠశాల సందర్శించి, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, అనారోగ్యంతో ఉన్న వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానాచార్య శివ ప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు శ్రీనివాస శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడకు అమృత్ 2.0 వరం.... రూ.36 కోట్లతో తాగునీరు, డ్రైనేజీ ప్రాజెక్టులు

### -బిఎమ్మెల్యే రాము-అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే

### -గుడివాడ పట్టణం, శివారు కాలనీల్లో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

### -అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మురుగునీటి శుద్ధి ప్లాంట్లతో పట్టణానికి కొత్త రూపు.

### -ఎన్టీఆర్ కాలనీ లేఔట్ లో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నీటి వ్యవస్థ




గుడివాడ, జులై 15 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడలో తాగునీరు, డ్రైనేజీ ప్రాజెక్టుల అభివృద్ధికి అమృత 2.0 36 కోట్ల మంజూరైనట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియజేశారు.ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు.గుడివాడ పట్టణ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. అమృత్ 2.0 నిధులతో చేపట్టనున్న తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల ప్రాజెక్టులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం సాయంత్రం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.గుడివాడ పట్టణంతో పాటు శివారు కాలనీలు, ప్రభుత్వ లేఅవుట్ కాలనీల్లో తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. అనంతరం ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ...అమృత్ 2.0 పథకంలో భాగంగా గుడివాడ పట్టణంలో తాగునీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల అభివృద్ధి పనులకు రూ.36 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇది గుడివాడ ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో పెద్ద బహుమతినీ పేర్కొన్నారు. ఈ నిధులతో కొత్త నీటి ట్యాంకుల నిర్మాణం, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే రాము తెలియచేశారు.ఇప్పటికే ధనియాల పేటలో రూ.2.38 కోట్లతో 1000కె ఎల్ ఎలివేటెడ్ లెవెల్ రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రారంభించామని,త్వరలో ఆర్టీసీ కాలనీలో 500కే ఎల్ సామర్థ్యం గల ట్యాంక్ పనులు కూడా మొదలుపెడుతున్నామని చెప్పారు. అదేవిధంగా ఎన్టీఆర్ కాలనీ ప్రభుత్వ సెంటు స్థలాల లేఔట్ లో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక తాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు.గుడివాడలో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన పరిసరాలను అందించడమే మా లక్ష్యమని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.మున్సిపల్ కమిషనర్ మనోహర్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్,మున్సిపల్ ఇంజనీర్ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ పాండురంగారావు,ూజు దిలీప్, మున్సిపల్ డి ఈ సతీష్ చంద్ర, ఏ ఈ లు సత్యనారాయణ, మున్సిపల్ ఏ. ఈ.లు రాజేష్, శివాజీ శ్రావణ్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పరువురు అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## స్వర్గీయ 'ముద్రగడ పద్మనాభం'కి
### రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఘన నివాళులు..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి గ్రామంలో ముద్రగడ పద్మనాభం భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆయన పార్థివ దేహం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. ముద్రగడ ఏ విషయాన్నైనా ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి. అణగారిన వర్గాల కోసం, ముఖ్యంగా కాపు సామాజిక వర్గం హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అజరామరం అన్నారు.. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నా, ప్రజా సమస్యలపై ఆయనకున్న నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయాయకమన్నారు. వారి మరణం మనందరికీ తీరని లోటని ' వీరన్న చౌదరి, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బి.వి.ఎం.రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసాని ని ఘనంగా సన్మానించిన
## డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జి వి)



ఖమ్మం, నేటి శుభోదయ ::: సేవా భారతి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన డా. కేసాని మారుతి బాబురావుకు ఘన సన్మానం జరిగింది. బుధవారం డా. గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జి వి ), మోత్కూరి నారాయణరావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సేవా భారతి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన శ్రీ సహస్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరో సర్జన్ డా. కేసాని మారుతి బాబురావు ని పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీరక్ష హాస్పిటల్ అధినేత, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (డాక్టర్ జి వి), సేవా భారతి ఖమ్మం జిల్లా విహెచ్ పి సేవా సమితి చైర్మన్ మోత్కూరి నారాయణరావు తో కలిసి డా. మారుతి బాబురావు ని వారి కార్యాలయంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా భారతి సమాజ సేవ, విద్య, వైద్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక కార్యక్రమాల ద్వారా విశేష సేవలు అందిస్తున్న సంస్థ అని పేర్కొన్నారు. డా. కేసాని మారుతి బాబురావు నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో సేవా భారతి కార్యక్రమాలు మరింత విస్తృతమై సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పై ఐటీడీఏ పీఓ కి వినతి



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:మధ్యాన్న భోజన కార్మికుల పలు సమస్యలు పై బుధవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద చింతూరు డివిజన్ సి ఐ టి యూ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిరసన తెలిపి సమస్యలతో ఉన్నటువంటి వినితి పత్రాన్ని పీ ఓ శుభం నొక్వాల్ కు అందజేశారు. మధ్యాన్నం భోజన కార్మికులకు గత మూడు నెలల గా వేతనాలు ఇంకా చెల్లించలేదని అలాగే వారికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి అంటూ డిమాండ్ చేసారు. అలాగే వారికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. అదేవిదంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలాంటి పలు సమస్యలపై అలాగే పిఒ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లొ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి రామలక్ష్మి, జిల్లా అధ్యక్షులు పుష్ప, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శాంతిరాజు,సిఐటియు మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్, సీఐటీయూ సీనియర్ నాయకులు చింత రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జోగు తదితర ప్రముఖులతో కలిసి కేంద్ర మంత్రి కుమారస్వామితో భేటీ



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ఆదిలాబాద్ జిల్లా కేంద్రం సమీపాన నెలకొన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కర్మాగారాన్ని పునరుద్ధరించాల్సిందిగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సుమారు 50 ఏళ్ల కిందట నెలకొల్పిన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సీసీఐ యూనిట్ కొంతకాలం కిందట మూతపడిందని,దీనిని తిరిగి ప్రారంభించాల్సిందిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు కేంద్ర పరిశ్రమలు,ఉక్కు శాఖల మంత్రి హెచ్.డి.కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు.కేటీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి జోగు రామన్న,సీసీఐ కార్మిక నాయకులు ఢిల్లీలో బుధవారం సాయంత్రం మంత్రి కుమారస్వామితో సమావేశమై కర్మాగారాన్ని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని,ఆవశ్యకతను వివరించారు.ఈ సిమెంట్ కంపెనీలో పని చేస్తున్న 6,000మంది కార్మికులు,వారిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న వేల మంది కుటుంబాల బతుకుదెరువును దృష్టిలో పెట్టుకుని పునరుద్ధరించాల్సిందిగా కోరుతూ కేటీఆర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు.

## యూట్యూబ్ చూసి బైక్‌ల దొంగతనం..!!
### – బీఎస్సీ గ్రాడ్యుయేట్ అరెస్ట్, 17 బైక్‌లు స్వాధీనం..

( నేటి శుభోదయ జులై : 16 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) మధురవాడ జల్సాలకు అలవాటు పడి, యూట్యూబ్ చూసి బైక్‌ల దొంగతనాలు చేస్తున్న ఒక బీఎస్సీ గ్రాడ్యుయేట్‌ను పీఎంపాలెం క్రైమ్ విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి సుమారు లక్షల రూపాయల విలువ చేసే 17 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్తర విభాగం క్రైమ్ ఏసీపీ ఎ.వెంకటరావు, ఇన్‌స్పెక్టర్ బి.ఎస్.ఎస్.ప్రకాష్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.దొంగతనం రూట్ మ్యాప్ ఇలా: నిందితుడి నేపథ్యం శ్రీకాకుళం జిల్లా కొండవలస కు చెందిన బేరి తులసి నాయుడు (32) అనే బీఎస్సీ గ్రాడ్యుయేట్ ఉద్యోగం కోసం విశాఖకు వచ్చాడు. మధురవాడ పరిధిలోని మారికవలస రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్నాడు.క్రైమ్ స్టైల్:విలాసవంతమైన జీవితానికి అలవాటు పడిన తులసి నాయుడు, యూట్యూబ్ చూసి బైక్‌లు ఎలా దొంగిలించాలో నేర్చుకున్నాడు. తెలిసిన వారి బండ్లను అడిగి తీసుకువెళ్లి, వాటికి డూప్లికేట్ తాళాలు తయారు చేయించేవాడు. ఆ తర్వాత అదను చూసి ఆ వాహనాలను దొంగిలించి, తక్కువ ధరకే ఇతరులకు విక్రయించేవాడు.కేసు ఛేదించిందిలా:జూన్ 24న మారికవలసకు చెందిన ఎ.రమణ అనే వ్యక్తి తన పల్సర్ బైక్ పోయిందని ఫిర్యాదు చేయడంతో పీఎంపాలెం పోలీసులు రంగంలోకి దిగారు.క్రైమ్ ఎస్ఐ ఎస్.సూర్య ప్రకాష్ రావు నేతృత్వంలోని బృందం మారికవలస నుంచి విజయనగరం వరకు ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించింది. సాంకేతికత సాయంతో నిందితుడిని గుర్తించి, ఈ నెల 13న అదుపులోకి తీసుకున్నారు.17 బైక్‌ల రికవరీనిందితుడి నుంచి తొలుత పల్సర్ బైక్‌తో పాటు కశింకోటలో చోరీ చేసిన గ్లామర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతని వద్ద తక్కువ ధరకు బైక్‌లు కొనుగోలు చేసిన అప్పలనాయుడు, నానాజీ, భాస్కర్‌రావు, హరి సురేష్‌లను గుర్తించి, వారి వద్ద నుంచి మిగిలిన 15 బైక్‌లను రికవరీ చేశారు. మొత్తంగా 17 బైక్‌లను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేశారు.పోలీస్ బృందానికి అభినందనలు: అత్యంత చాకచక్యంగా ఈ కేసును ఛేదించిన డీసీపీ (క్రైమ్స్) కె.లతా మాదరి, ఏసీపీ వెంకటరావు, ఇన్‌స్పెక్టర్ ప్రకాష్, ఎస్ఐ సూర్య ప్రకాష్ రావు, జె.నాగరాజు, వి.రవికుమార్ మల్లిక్, నాయుడు, శేఖర్‌లను సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ప్రత్యేకంగా అభినందించారు.

## 'సర్వజ్ఞ' లో వైభవంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ (విద్యార్థి నాయకుల పదవీ స్వీకారోత్సవం)



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల సర్వజ్ఞలో విద్యార్థి సంఘం నూతన విద్యార్థి నాయకుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా, క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో జరిగింది. విద్యార్థుల్లో నాయకత్వ పటిమను, బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ కేవలం చదువు మాత్రమే కాకుండా, విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ఇలాంటి నాయకత్వ బాధ్యతలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పదవులు అనేవి కేవలం గౌరవం కోసం కాదని, అవి క్రమశిక్షణకు, సేవకు నిదర్శనాలని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాల డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ నాయకుడిగా ఎదగడం అంటే ఇతరులపై అధికారం చలాయించడం కాదు, అందరినీ కలుపుకొని సరైన మార్గంలో నడిపించడమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులందరూ పాఠశాల కీర్తి ప్రతిష్ఠలను మరింత ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నట్లు ఆమె ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు చైర్మన్, డైరెక్టర్ లు బ్యాడ్జీలను, సాష్లను తొడిగి అభినందించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. స్కూల్ పీపుల్ లీడర్, అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ లతో పాటు పాఠశాలలోని వివిధ హౌస్లకు సంబంధించిన హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు కూడా ఈ కార్యక్రమంలో ఎంతో నిబద్ధతతో ప్రమాణ స్వీకారం చేశారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, పాఠశాల క్రమశిక్షణకు కట్టుబడి ఉంటామని విద్యార్థి నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థులు పాల్గొని నూతన నాయకులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ఎస్ఐఆర్ గడువు పెరిగింది..ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
### మండల, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలి..



అనంత పురం జూలై 15 నేటి శుభోదయం:ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువును ఎన్నికల సంఘం ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకునేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో నిర్వహించే సమావేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని విస్తృతంగా చర్చించాలని సూచించారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి ఫారాలు పూర్తి చేయించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని కోరారు. ఈ నెల 24వ తేదీ వరకు బీఎల్‌వోలు ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తున్నందున, ప్రతి ఇంటికి చేరుకుని ఇంకా ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లతో సంప్రదించి ప్రక్రియను పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఒక్క అర్హతఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కూడా పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ
### పద్మనాభం సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ మంత్రి వెలంపల్లి



విజయవాడ, జూలై 15 (నేటి శుభోదయ):– బ్రాహ్మణ వీధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో

బుధవారం మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం మరణం ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ ఒక చీకటి రోజు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా ఆయన అస్వస్థతతో ఉన్నప్పటికీ, ఖచ్చితంగా కోలుకుని మళ్లీ మన ముందుకు వస్తారని ఆశించామని చెప్పారు. కానీ, భగవంతుడు మంచి వారిని ఎక్కువ కాలం భూమిపై ఉంచడనే దానికి ముద్రగడ మరణమే నిదర్శనమని, ఇది అత్యంత దురదృష్టకరమని వెలంపల్లి పేర్కొన్నారు. ముద్రగడ పద్మనాభం రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ, ఆయన చిన్న వయసులోనే ప్రజా జీవితంలోకి వచ్చి నాలుగు సార్లు శాసనసభ్యుడిగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగా అనేక ఉన్నత పదవులను అలంకరించడమే కాకుండా, వాటికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ, తాను అనుకున్న లక్ష్యం కోసం, ప్రజా ఉద్యమాల కోసం సొంత ప్రభుత్వం మీద కూడా ఎదిరించి మాట్లాడే నిఖార్సైన మనస్తత్వం గల వ్యక్తి అని, ఎక్కడా రాజీ పడే ప్రసక్తే ఆయన నిఘంటువులో లేదని స్పష్టం చేశారు. 2014-19 కూటమి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు కాపులను బీసీల్లో చేరుస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని ముద్రగడ చేసిన పోరాటాన్ని వెలంపల్లి గుర్తుచేశారు. ముద్రగడ 2024 లోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారని, అయితే ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ ఆయన్ను ఎంతో గౌరవించారే తప్ప ఎక్కడా అవమానించలేదని వెలంపల్లి చెప్పారు. 2014-19 కాలంలో ముద్రగడను వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేసిన తీరును రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. ముద్రగడ పద్మనాభం ఆశించిన ప్రజా ఉద్యమాలను, కాపుల సంక్షేమ పోరాటాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వెలంపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ముద్రగడ ఆశయ సాధన కోసం, వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 100% కట్టుబడి పని చేస్తుందని స్పష్టం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులతో ధైర్యం కలగాలని కోరుకుంటూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ బండి పుణ్య శీల, మాజీ చైర్మన్ లు, మాజీ కార్పొరేటర్ లు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, క్లస్టర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ మండల స్థాయి సమావేశం



( నేటి శుభోదయ జులై : 16 శ్యాసనసభ్యురాలు మిర్యాల శిరీష దేవి ఆదేశాలతో బుధవారం చింతూరు మండల పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండలంలోని వివిధ కమిటీల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, ఉపాధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, దీూాలు, ఖూా సభ్యులు, మహిళా కార్యకర్తలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇటీవల మండలంలోని అన్ని యూనిట్లలో నిర్వహించిన సమావేశాల ద్వారా గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ పథకాల అమలులో ఉన్న ఇబ్బందులు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సాగునీరు, గృహాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై యూనిట్ ఇంచార్జులు తమ గ్రామాల తరఫున వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం ప్రతి గ్రామం నుంచి అందిన వినతిపత్రాలను సమావేశంలో సవివరంగా పరిశీలించి, ఒక్కో సమస్యపై చర్చించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అందేలా పార్టీ నాయకులు గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు, ప్రతి కార్యకర్త సభ్యత్వ కార్డును వినియోగంలో ఉంచాలని, బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

## రహదారి నిర్మాణం కోసం ఐటీడిఏ పీఓ కి వినతి పత్రం
### కొండరెడ్ల గ్రామాలకు రహదారి నిర్మాణాలు
### చెయ్యాలని ఐటీడీఏ పీఓ ని కలిసిన పలు గ్రామాల కొండరెడ్ల గ్రామస్తులు..



చింతూరు డివిజన్ నేటి శుభోదయ: మండలం లోని ఏడుగురాళ్లపల్లి పంచాయతీ లో చల్లకవ్వం, ఉప్పనపల్లి గట్టు, చింతపల్లి,వేగిసగండి, తేనె రాయి,పెద్దవాగు, విటుకా పాడు, గ్రామాలకు చెందిన కొండా రెడ్ల గ్రామస్థులు మరియు వైస్ ఎంపీపీ ఎడమ అర్జున్ ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన ప్రజా పిర్యాదుల సమావేశంలో ఐటిడిఏ పీఓ శుభం నొక్వల్ ను కలిసి తాటిలంక క్రాస్ రోడ్ నుండి ఉప్పన పల్లి గట్టు వరకు సుమారు 5 కిలో మీటరు మేర రహదారి నిర్మాణ పనులు మంజూరు కొరకు , నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. పూర్తిగా ఆదివాసీ కొండా రెడ్ల గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారి వెంటే రాకపోకలు సాగిస్తుంటారు, సరియిన రహదారి లేక అత్యవసర వైద్యం సేవలు అందడం లేదు అని, గత నెల 7 వ తేదీన ఒక రెండు సంవత్సరాల పాప పాము కాటుకు గురై చనిపోయిన విషయం ఆదివాసులు పీఓ దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే ఈ సమస్య పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న పంచాయతీ రాజ్ డి.ఇ పిలిచి ఈ విషయం పై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. పిఓ శుభం నొక్వల్ స్పందనకు ఆదివాసీ కొండా రెడ్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ సవలం సత్తిబాబు,మాజీ ఉప సర్పంచ్ బి బాబురావు, గ్రామస్థులు, కదల సుధాకర్ రెడ్డి,కదల కొండ రెడ్డి, ఎర్ర రెడ్డి, బిమిరెడ్డి, కదల గంగి రెడ్డి,ఉయిక బాబు, మహేష్, దుర్గారావు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 'అమ్మా క్రాంతి గారూ..
## ఈరోజు మీ వెనక జనసేన కుటుంబం ఉంది..
### అధైర్య పడొద్దు..' – ఎమ్మెల్యే 'బత్తుల బలరామకృష్ణ' ఆత్మీయ భరోసా'..!!
### – స్వర్గీయ ముద్రగడ పద్మనాభం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి ఎమ్మెల్యే 'బత్తుల'..– కాపు ఉద్యమనేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె)–రాష్ట్ర కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి స్వర్గీయ ముద్రగడ పద్మనాభం అకాల మరణం యావత్ రాష్ట్రాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, వారి సతీమణి శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, మోరంపూడిలో ఉన్న ముద్రగడ పద్మనాభం కుమార్తె శ్రీమతి బార్లపూడి క్రాంతి నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ముద్రగడ పద్మనాభం వంటి మహోన్నత వ్యక్తిని కోల్పోవడం తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా క్రాంతిని ఓదార్చిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు, 'ఈ రోజు మీ వెనుక జనసేన కుటుంబం ఉంది. మీరు ఒంటరి వారు కాదు.. ఈ బాధలో మేమంతా భాగస్వాములం. ముద్రగడ కుటుంబానికి అండగా



ఉండాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. ఈ కష్టకాలంలో మీరు ధైర్యంగా ఉండాలి, ' అని భరోసా ఇచ్చారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడిన ముద్రగడ స్ఫూర్తి ఎప్పటికీ నిలిచి ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి : డీఎస్పీ అరుణ్ కుమార్




భద్రాచలం, నేటి శుభోదయ ::: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని డీఎస్పీ అరుణ్ కుమార్ విద్యార్థులు, యువకులకు పిలుపు ఇచ్చారు. డిఎస్పి ఎం. అరుణ్ కుమార్ బుధవారం భద్రాచలం లోని డీ-అడిక్షన్ కేంద్రం ను సందర్శించారు. చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడి, వారికి అందుతున్న చికిత్స, సదుపాయాల గురించి తెలుసుకున్నారు. తదుపరి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, కుటుంబ జీవితం ముక్కలవుతుందని సమాజంలో గౌరవం పోతుందని హెచ్చరించారు. చికిత్స పూర్తి చేసుకున్న తర్వాత బాధితులు పాత అలవాట్లను పూర్తిగా విస్మరించాలని, ఆత్మవిశ్వాసంతో సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తు కోసం విద్య, ఉపాధి మరియు కుటుంబ బాధ్యతలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ ఐ స్వప్న, డీ-అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# శక్తి యాప్, శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు రక్షణ..!!

**– మహిళల భద్రత కోసం పోలీసులు చేపట్టిన 'అభయ' కార్యక్రమం అభినందనీయం**

**– సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు**



నేటి శుభోదయ జులై : 16 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) అనకాపల్లి, (నక్కపల్లి)మహిళల భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో అనకాపల్లి జిల్లా పోలీసులు "మీ భద్రత -- మా బాధ్యత" అనే నినాదంతో చేపట్టిన 'అభయ' కార్యక్రమాన్ని రాష్ట్ర హోం శాఖ మాత్యులు వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా విచ్చేసి, వేంపాడు టోల్ ప్లాజా సమీపంలోని భారతి కన్వెన్షన్‌లో బుధవారం ఉదయం జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ లతో కలసి హోంమంత్రి వంగలపూడి అనిత, "అభయ ఫిర్యాదుల బాక్స్‌ను ప్రారంభించడంతో పాటు, అభయ పోస్టర్లను" ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మహిళల భద్రత కోసం అనకాపల్లి పోలీసులు చేపట్టిన 'అభయ' కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలకు ధైర్యాన్ని నింపడంతో పాటు, వారిలో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్, శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తోందని పేర్కొన్న హోంమంత్రి, ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే 112కు కాల్ చేయాలని సూచించారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. అనకాపల్లి జిల్లాలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ల ద్వారా కూడా పర్యవేక్షణను విస్తృతంగా చేపడుతున్నామని హోంమంత్రి తెలిపారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి పాఠశాల, కళాశాలలో అభయ ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేసి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.




**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, మాట్లాడుతూ మూడు శాఖల సమన్వయం**

**- సురక్షిత ప్రాంతాల ఏర్పాటు: "మహిళలకు అభయం -- సమాజానికి గౌరవం"**

జిల్లాలో మహిళా సాధికారత, భద్రతను పటిష్టం చేయడానికి ఈ 'అభయ' కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, ఈ అద్భుతమైన చొరవను తీసుకున్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. కేవలం పోలీసుల పరంగానే కాకుండా, జిల్లా యంత్రాంగం తరపున రెవెన్యూ, పోలీస్, మరియు మహిళా-శిశు సంక్షేమ శాఖల ( డబ్ల్యు సీ డి ) సమన్వయంతో తామంతా కలిసి పనిచేస్తామని, క్షేత్రస్థాయిలో ప్రతి మహిళకు అత్యంత వేగవంతమైన సేవలు, భద్రత అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని, చదువే జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు సమాజంలో మరియు ఆన్‌లైన్‌లో ఎదుర్కొనే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ మీ భద్రత మా బాధ్యత' ఉ తగ్గిన నేరాల శాతం: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి**

మహిళల రక్షణ కోసం 'మీ భద్రత – మా బాధ్యత' అనే నినాదంతో ఈ 'అభయ' ప్రాజెక్టును అత్యంత ప్రణాళికాబద్ధంగా తీసుకువచ్చామని తెలిపారు. అనకాపల్లి జిల్లా పోలీసుల నిరంతర కృషి ఫలితంగా జిల్లాలో మొత్తం నేరాల రేటు 28.42% మేర తగ్గడం విశేషమని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 10 ప్రధానాంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెబుతూ, స్కూళ్లు, కాలేజీలలో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో 'శక్తి బీట్' అధికారులను, శక్తి టీమ్స్ మరియు ఉమెన్ సేఫ్టీ బీట్స్ వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తున్నామని వివరించారు. బాధితులకు గృహాల వద్దే కౌన్సిలింగ్ ఇవ్వడం, నిరంతరం వేధించే నేరస్థులపై రౌడీ షీట్లు తెరవడం, సోషల్ మీడియాలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు మరింత బాసటగా నిలిచేందుకు 'వన్ స్టాప్ సెంటర్' మరియు కదలికల ద్వారా అవగాహన కల్పించే 'అవేర్‌నెస్ ఆన్ వీల్స్' సేవలను కూడా జోడించామని వివరించారు. మహిళల తక్షణ రక్షణ మరియు సహాయం కోసం ఏ క్షణంలోనైనా ఆపద ఎదురైతే వెంటనే సహాయం పొందేందుకు దేశవ్యాప్త అత్యవసర పోలీస్ సహాయ నంబర్ 112 కు కాల్ చేయవచ్చని, అలాగే ప్రత్యేక మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098, మరియు సైబర్ నేరాల బారిన పడితే తక్షణమే ఫిర్యాదు చేయడానికి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లను సంప్రదించవచ్చు. వీటితో పాటు మహిళలు తమ ఫిర్యాదులను సులువుగా పంపించేందుకు వీలుగా ప్రత్యేక వాట్సాప్ హెల్ప్‌లైన్ నంబర్ 7993485111 కూడా 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందన్నారు. మహిళలు, విద్యార్థినులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసేందుకు జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో అభయ ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు సైబర్ క్రైమ్స్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన వీడియోలను ప్రదర్శించారు. చివరగా మహిళల భద్రత కోసం ప్రతిజ్ఞను చేశారు. ఈ భారీ బహిరంగ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పీడీ ఎం.సూర్యలక్ష్మి, డీఆర్డీఏ పీడీ సచిదేవి, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, డీఎస్పీలు మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## "భీమవరం జగన్ మోహన్ రెడ్డి సభకు భారీగా తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు కార్యకర్తలు"



తాడేపల్లిగూడెం జులై 15 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ)::: భీమవరం ఆక్వా రైతుల సదస్సుకు వస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారీ సభకు తాడేపల్లిగూడెం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు ఆధ్వర్యంలో భారీగా వైసీపీ శ్రేణులు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భీమవరం సభకు 150 కారులు, 1000 మోటార్ సైకిళ్ళు, 100 ఆటోలు తో వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసు నుండి మోటార్ సైకిళ్ళు భారీ ర్యాలీతో జై జగన్ జై జై జగన్ అని నినాదాలు చేసుకుంటూ కార్యకర్తలకు నూతన ఉత్తేజం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి వారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి భారీగా తరలివస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి మీద ఉన్న నమ్మకముతో ఇంత ఉత్సాహంగా బయలుదేరి వస్తున్నారు అన్నారు. జగన్ అంటే నమ్మకం, జగన్ అంటే ఒక భరోసా ఇదే నినాదంతో వైసీపీ నాయకులు ముందుకు వెళుతున్నారని మడమ తిప్పని, మాట తప్పని నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆక్వా రైతుల్ని నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వం పతనం అవడం ఖాయమని ఆయన అన్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం చూస్తుంటే ఆనందం తట్టుకోలేకపోతున్నామని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న స్థానిక ఎన్నికలలో కూడా తమ సత్తా చూపించాలని వైసీపీ శ్రేణులను కోరారు. మోసపూరితమైన ఈ ప్రభుత్వం కల్లబొల్లి కబుర్లతో కాలయాపన చేస్తుందని రానున్న రోజులలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్రెల శ్రీనివాస్, రూరల్ అధ్యక్షుడు చిట్టూరి బాపన్న, పెంటపాడు మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, బర్ల జయ రాంబాబు, ముప్పిడి పెద్ద అబ్బులు రెడ్డి, గోపిశెట్టి దొరబాబు, పాలకోడేటి సురేష్, కృపావరం, వాకా సుబ్బారావు, కమలాకర్, చల్లా లింగమూర్తి, చల్లా కుమారస్వామి, మారంపూడి ఏసుదాసు, చదలవాడ శ్రీనివాస్, కర్రి పృథ్వి కుమార్ రెడ్డి, కర్రి శివారెడ్డి, రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీ ర్యాలీతో జై జగన్, జై జై జగన్ అని నినాదాలు చేసుకుంటూ భీమవరం భారీ సభకు అశేష జన వాహినితో తరలి వెళ్లారు.

## నేడు ఢిల్లీకి మంత్రి సవిత రెండ్రోజుల పాటు హస్తినలో పర్యటన

**-ఏపీ టెక్స్ టైల్స్ ఉత్పత్తుల అమ్మకాలే లక్ష్యంగా ఢిల్లీ టూర్**

**-భారత్ టెక్స్ -2026లో పాల్గొనున్న మంత్రి సవిత**



అమరావతి, జులై 15 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రానికి చెందిన టెక్స్ టైల్స్ ఉత్పత్తులు అమ్మకాలే లక్ష్యంగా రెండ్రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి గురువారం ఉదయం రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బయలుదేరి వెళ్లనున్నారు. ఢిల్లీ ప్రగతి మైదానంలోని భారత్ మండపంలో జరుగుతున్న భారత్ టెక్స్ -2026 కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొనున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 14 నుంచి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అతిపెద్ద అంతర్జాతీయ టెక్స్‌టైల్ ప్రదర్శన భారత్ టెక్స్ -2026 మంగళవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 17వతేదీ వరకూ నాలుగు రోజుల పాటు సాగే ఈ ఈవెంట్ లో ఏపీ టెక్స్ టైల్స్ ఉత్పత్తుల అమ్మకాలే లక్ష్యంగా మంత్రి సవిత ఢిల్లీలో గురువారం, శుక్రవారం రెండ్రోజులు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలువురు జాతీయ, అంతర్జాతీయ కొనుగోలుదారులతో భేటీ అయ్యి ఏపీ టెక్స్ టైల్స్ ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా భారత్ టెక్స్ లో మంత్రి సవిత ఒప్పందాలు చేసుకోనున్నారు. ఏపీ నేత కార్మికులకు, టెక్స్‌టైల్ స్టార్టప్‌లకు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలను సృష్టించడానికి మంత్రి సవిత ఈ ఈవెంట్ ను వినియోగించుకోనున్నారు. శుక్రవారం సాయంత్రం ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్ లోని ఆధునీకరించిన లేపాక్షి షోరూమ్ ను మంత్రి సవిత ప్రారంభించనున్నారు. అనంతరం ఆమె అమరావతికి తిరుగు పయనమవుతారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## స్పెషల్ ఇంటెన్షన్ రివిజన్ )లో చింతూరు కి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం

**జిల్లాలో ద్వితీయ స్థానం.. డివిజన్లో మొదటి స్థానం సాధించిన చింతూరు మండలం.. 100 శాతం ఈ ఏ యఫ్ డిజిటైజేషన్ పూర్తి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన మండల సిబ్బంది**

**ప్రజల సహకారంతో ఘన విజయం తహశీల్దార్ మండల ఎన్నికల అధికారి గుబ్బల అర్జున్ రావు.**



చింతూరు డివిజన్ నేటి శుభోదయ: పోలవరం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సర్ (స్పెషల్ లో రివిజెన్,) కార్య క్రమంలో చింతూరు మండలం విజయాన్ని నమోదు చేసుకుంది. మండల వ్యాప్తంగా చేపట్టిన 100 శాతం ఈఏఫ్ (ఎన్యూ మరేషన్ రేషన్ ఫామ్స్) డిజిటైజేషన్ ప్రక్రియను విజ యవంతంగా పూర్తిచేసి, జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం, డివిజన్ స్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు మండల తహశీల్దార్, మండల ఎన్నికల అధికారి గుబ్బల అర్జున్ రావు( ఏ ఈ ఆర్ వో ) తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన లక్ష్యాల ను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయడానికి మండలంలోని రెవెన్యూ, ఎన్నికల విభాగాల అధికారులు, సిబ్బంది, బూత్ లెవెల్ అధికారులు సమన్వయంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతి దశలోనూ పారదర్శకత, ఖచ్చితత్వం, సమయపాలనపాటించడంతోనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేసిన బీఎల్ ఓలు మండల పరిధిలోని 40 నుంది బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను పరిశీలించి నమోదు చేశారని తెలిపారు. మండలంలో 30 వేల 777 ఓటర్లు ఉన్నారని ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.( 2002 ఓటరు జాబితా)డోర్ టు డోర్ సర్వేలో 2837 మంది ఓటర్లు చనిపోయారని, 967 మంది ఓటర్లు బదిలీ అయిపోయారని, డబుల్ ఎంట్రీ 531మంది అని, గైర్హాజరైనవారు 173 మంది ఓటర్స్ ఉన్నారని పేర్కొన్నారు. తొలుత ఎన్నికల సంఘం ఈనెల 14వ తేదీ వరకు గడువు ఇచ్చిందని ఆ గడువులోనే తమ పూర్తి చేసామని పేర్కొన్నారు. అనంతరం గడువు 24 వరకు పొడిగించడం వల్ల ఇంకా రి వెరిఫికేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు. జాబితా మరింత పటిష్టంగా, తప్పులులేకుండా రూపొందించేందుకు వారు అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా ప్రతి దరఖాస్తును డిజిటల్ రూపంలో నమోదు చేయడం ద్వారా ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమా ణాలను పూర్తిస్థాయిలో అమలు చేయగలిగామని వివరించారు. ఈ కృషి ఫలితంగానే జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని, డివిజన్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని పేర్కొన్నారు.

**సిబ్బంది సమిష్టి కృషికే ఈ గౌరవం**

**ఈ విజయానికి రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది అందరి కృషి కారణమని తహశీల్దార్ అర్జున్ రావు తెలిపారు.**

ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో మండల ప్రజల కూడా సహకారం ఎంతో కీలకమని అర్జున్ రావు పేర్కొన్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, జడ్. పి. టీ సి, లు,యం. పి. పి.లు, యం పి టీ సి లు ఓటర్ల జాబితా సవరణకు, ఎటువంటి సలహాలు సంప్రదింపులు ఉంటే తెలపాలని, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తమవంతు సహకారం అందించాలని కోరారు .అందరికీ ప్రత్యేక అభినందనలు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం, డివిజన్లో మొదటి స్థానం సాధించడం మండలానికి గర్వకారణమని తహశీల్దార్ గుబ్బల అర్జున్ రావు పేర్కొన్నారు , ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు, 40 మంది బీఎల్ఎలు, ఎన్నికల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మండల ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ఎన్నికల నిర్వహణలో ఆదర్శంగా నిలుస్తుందని అశాభావం వ్యక్తం చేశారు.

## స్వర్గీయ 'ముద్రగడ' అంత్యక్రియల్లో పాల్గొన్న జక్కంపూడి..!

**– మాజీ మంత్రి, కాపు ఉద్య నేత 'ముద్రగడ పద్మ నాభం'కు, జక్కంపూడి కుటుంబం కడ సారి వీడ్కోల్..!!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);బుధవారం ఉదయాన్నే ముద్రగడ భౌతికగాయం హైదరాబాద్ నుంచి స్వగ్రా మమైన కిర్లంపూడి తీసుకొ చ్చారు. అప్పటికే అక్కడకి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్య క్షుడు జక్కంపూడి రాజా ఆయన భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అమలాపురం పార్ల మెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకురాలు శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి, ఆమె తనయుడు వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ యువ జన విభాగం రీజినల్ మాజీ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ లు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఉదయం నుంచి సాయం త్రం అంత్యక్రియలు ముగి సేంతవరకు రాజా,గణేష్, విజయలక్ష్మిలు అక్కడే ఉండి ముద్రగడ కుటుంబ సభ్యులకు ఓదార్పు ని చ్చారు. ముద్రగడతో పెన వేసుకున్న తమ అను బంధాన్ని గుర్తు చేసుకు న్నారు. పద్మనాభం చూపిం చే ప్రేమానురాగాలు, రాజకీ యంగా ఆ కుటుంబంతో గడిపిన క్షణాలను మీడి యా వద్ద గుర్తు చేసుకు న్నారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన అంత్య క్రియ ల్లో రాజా స్వయంగా పాల్గొ న్నారు. మాజీ ముఖ్య మం త్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు ముద్రగడ పాడె ను మోసారు. ముద్రగడ భౌతికకాయాన్ని ఖననం చేసే ప్రక్రియలోను రాజా పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ మండల స్థాయి సమావేశం

శ్యాసనసభ్యురాలు మిర్యాల శిరీష దేవి ఆదేశాలతో బుధవారం చింతూరు మండల పార్టీ క్యాంపు కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండలంలోని వివిధ కమిటీల అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, ఉపాధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, దీూాలు, ఖూూ సభ్యులు, మహిళా కార్యకర్తలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇటీవల మండలంలోని అన్ని యూనిట్లలో నిర్వహించిన సమావేశాల ద్వారా గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ పథకాల అమలులో ఉన్న ఇబ్బందులు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సాగునీరు, గృహాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై యూనిట్ ఇంచార్జులు తమ గ్రామాల తరఫున వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం ప్రతి గ్రామం నుంచి అందిన వినతిపత్రాలను సమావేశంలో సవివరంగా పరిశీలించి, ఒక్కో సమస్యపై చర్చించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు. అలాగే ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అందేలా పార్టీ నాయకులు గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు, ప్రతి కార్యకర్త సభ్యత్వ కార్డును వినియోగంలో ఉంచాలని, బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

## జిల్లా పర్యాటక, చారిత్రక, సాంస్కృతిక విశేషాలతో పాటు ప్రభుత్వ సేవలను ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రూపొందించిన 'బే ఆఫ్ బాపట్ల' వెబ్‌సైట్ నమూనా కలెక్టర్ ప్రశంసలు అందుకుంది.



బాపట్ల నేటి శుభోదయజులై 15 :చీరాల సెయింట్ ఆన్స్ కళాశాలకు చెందిన సైబర్ సెక్యూరిటీ విద్యార్థిని విన్నకోట చాందిని శ్రీ రూపొందించిన ఈ వెబ్‌సైట్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బుధవారం పరిశీలించి అభినందించారు. ప్రజలకు ఉపయోగపడేలా, జిల్లాకు డిజిటల్ గుర్తింపుగా నిలిచేలా వెబ్‌సైట్‌ను మరింత సమగ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెబ్‌సైట్ రూపకల్పన, అందులో పొందుపరిచిన అంశాలు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను కలెక్టర్‌కు వివరించింది. వెబ్‌సైట్‌లో పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలు, ప్రముఖ ఆలయాలు, బీచ్‌లు, వసతి సౌకర్యాలు, రవాణా వివరాలు, స్థానిక ప్రత్యేకతలు, ప్రభుత్వ శాఖల సేవలు, అత్యవసర సంప్రదింపు నంబర్లు, జిల్లా పరిపాలనకు సంబంధించిన సమాచారం వంటి అంశాలను సమగ్రంగా పొందుపరిచేలా రూపకల్పన చేసినట్లు తెలిపింది.

### స్వర్ణ బాపట్లకు అనుసంధానం

ప్రస్తుతం జిల్లా పరిపాలనలో వినియోగిస్తున్న స్వర్ణ బాపట్ల పోర్టల్‌తో ఈ వెబ్‌సైట్‌ను అనుసంధానం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అవసరమైన అన్ని సేవలు ఒకే వేదికపై అందుబాటులో ఉండేలా రూపొందించాలని పేర్కొన్నారు. జీఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ యశ్వంత్ పర్యవేక్షణలో వెబ్‌సైట్‌ను మరింత మెరుగుపరిచి ఆగస్టు 15 నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు.

### ప్రజలకు మరింత చేరువగా...

కొత్త వెబ్‌సైట్ ద్వారా జిల్లా గురించి తెలుసుకోవాలనుకునే పర్యాటకులు, విద్యార్థులు, పెట్టుబడిదారులు, సాధారణ ప్రజలకు అవసరమైన సమాచారం ఒకే చోట అందుబాటులోకి రానుంది. జిల్లాలోని సూర్యలంక బీచ్, భావనారాయణస్వామి ఆలయం, ఇతర పర్యాటక ప్రాంతాల విశేషాలు, స్థానిక పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వసతి సౌకర్యాలు, ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, పౌర సేవలకు సంబంధించిన సమాచారం సులభంగా పొందే అవకాశం ఉంటుంది. అదేవిధంగా పౌరులు తమ ఫిర్యాదులు, సూచనలు, అభిప్రాయాలు నేరుగా నమోదు చేసే ప్రత్యేక సదుపాయం కూడా వెబ్‌సైట్‌లో ఉండేలా రూపొందిస్తున్నట్లు చాందిని శ్రీ వివరించింది.

### కలెక్టర్ సూచనలు స్ఫూర్తి

కలెక్టర్ సూచనలను సవాల్‌గా స్వీకరిస్తున్నట్లు చాందిని శ్రీ తెలిపింది. నెల రోజుల్లో వెబ్‌సైట్‌ను మరింత ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని పేర్కొంది. ప్రస్తుతం స్వర్ణ బాపట్ల పోర్టల్ జిల్లా ఉద్యోగులకు మాత్రమే పరిమితమై ఉండగా, కొత్త వెబ్‌సైట్‌ను ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా రూపొందించి రెండు వేదికలను అనుసంధానిస్తామని వెల్లడించింది.

### అభినందనలు తెలిపిన కుటుంబ సభ్యులు

ఈ సందర్భంగా చాందిని శ్రీ తండ్రి విన్నకోట శ్రీనివాసరావు, తాతయ్య పి సత్యనారాయణ, వేజండ్ల శ్రీనివాసరావు, స్నేహితులు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.